
# చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**నేడు భగీరథ మహర్షి జయంతి**
- విశాఖలోని గాజువాకలో రాష్ట్రస్థాయి కార్యక్రమం
- మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న మంత్రి సవిత
- విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు

2



# శక్తిరూపిణి.. అమరావతి!

- సంస్కృతీ సంప్రదాయం వెల్లివిరిసింది..
- విశ్వనగరిగా రాజధాని అవతరించనుంది
- రాష్ట్రంపట్ల మోదీకున్న బాధ్యత స్పష్టమైంది
- అమరావతి ఒక నగరం కాదు, ఒక శక్తి
- దేశానికే 'రోల్‌మోడల్' అన్నది ప్రశంసే కాదు
- రాజధాని ప్రాధాన్యతను మనకు గుర్తు చేయడం కూడా
- భరోసానిచ్చిన ప్రధాని మోదీజీకి ప్రత్యేక కృతజ్ఞతలు
- విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- ఇక లక్ష్య సాధనకు ఐక్యంగా పరుగులుతీద్దాం
- టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు

2

## చోదకశక్తిగా అమరావతి

ఉద్ఘాటించిన సీఎం చంద్రబాబు నాయుడు - సభ విజయవంతంపై అందరికీ ధన్యవాదాలు

2

## చేనుమీద చీడకు ప్రేముంటుందా!?

- ఆంధ్ర రైతును నాశనం చేసిందే జగన్
- ఇప్పుడు గిట్టుబాటు ధరలంటూ కొత్త డ్రామా?
- కూటమి సర్కారుపై బురదజల్లే యత్నం ఇంకెన్నాళ్లు?
- చిచ్చు రాజకీయంతో చచ్చు మైలేజీకి తాపత్రయం
- రైతు ఆత్మహత్యలను రాష్ట్రం మర్చిపోతుందా?
- వైకాపా దారుణాలు చరిత్రనుంచి చెరిగిపోతాయా?
- వైఫల్య విధానాలు అమలు చేయమంటూ సలహాలా?

3



## ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తున్నాం

- రైతులను అన్ని విధాలా ఆండగా ప్రభుత్వం
- బెంగళూరులో ఫుల్‌టైమ్, తాండేపల్లి ప్యాలెస్‌లో పార్ట్‌టైమ్ ఉండే జగన్‌కు రాష్ట్రం గురించి ఏమి తెలుసు?
- కళ్లున్న కబోధిలా జగన్ రెడ్డి తీరు
- మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ

4

## నేడు మహంకాళీ అమ్మవారి పున:ప్రతిష్ఠ



- పాల్గొనున్న మంత్రి నారా లోకేష్
- అనంతరం భగీరథ మహర్షి జయంతి వేడుకలకు హాజరు

2

## క్వాంటమ్ వ్యాలీ దేశానికే గర్వకారణం

- ఆసియాలో తొలిగా అమరావతిలో చంద్రబాబు శ్రీకారం
- ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటు
- అమరావతి పునఃనిర్మాణానికి శుభసూచికం
- బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్

7

## అంతర్జాతీయస్థాయి రాజధానిగా అమరావతి

- ప్రధాని సభతో అనుమానాలన్నీ పటాపంచలు
- అమరావతి సభ సక్సెస్‌తో రాష్ట్రవ్యాప్తంగా సంతోషం
- రాబోయే కాలంలో ఏఐ, ఐటీ, క్వాంటం కంప్యూటింగ్‌లకు కేరాఫ్‌గా వర్ధిల్లుతుంది
- మీడియాతో మంత్రి పార్థసారథి

4

## ఏపీకి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ

- రాష్ట్ర ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ
- ముంబాయి వేవ్స్ సమ్మిట్‌లో సంతకాలు
- ఏఐ, వీఎఫ్ఎక్స్, గేమింగ్, వినోద రంగాలకు ఊతం

6

## లోపలి పేజీల్లో..


**కూటమి ప్రభుత్వంలో రైతులకు మహర్దశ**
- జలవనరుల మంత్రి నిమ్మల
7

**అన్నదాతలపై జగన్ మొసలి కన్నీరు**
- అధికారంలో ఉన్న ఐదేళ్లు ఏనాడైనా పట్టించుకున్నారా?
- రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- మంత్రి డోలా స్పష్టీకరణ
4

**రైతులపై మీకు చిత్తశుద్ధి లేదు**
- జగన్‌కు మంత్రి నాదెండ్ల కౌంటర్
6


**రోజా, ఆమె భర్త కలిసి స్థలాన్ని కబ్జా చేశారు**
- స్టేషన్‌లో పెట్టించి నిర్బంధించారు
- ప్రజావినతుల్లో బాధితుల ఫిర్యాదు
7

**అమరావతి సభ దిగ్విజయం.. వైసీపీ మూకలో కలవరం**
- ఆ భయంతోనే పిచ్చి ప్రేలాపనలు
- ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా జగన్ పార్టీ నేతల పగటి కలలు
- మంత్రి సత్యకుమార్ ధ్వజం
5

**క్రీడాకారుల జీవిత భద్రతకు భరోసా**
- రాత పరీక్ష లేకుండానే డీఎస్సీలో ఉద్యోగావకాశాలు
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు
6

# శక్తిరూపిణి.. అమరావతి!

- సంస్కృతీ సంప్రదాయం వెల్లివిరిసింది..
- విశ్వనగరిగా రాజధాని అవతరించనుంది
- రాష్ట్రంపట్ల మోదీకున్న బాధ్యత స్పష్టమైంది
- అమరావతి ఒక నగరం కాదు, ఒక శక్తి
- దేశానికే 'రోల్‌మోడల్' అన్నది ప్రశంసే కాదు
- రాజధాని ప్రాధాన్యతను మనకు గుర్తు చేయడం కూడా
- భరోసానిచ్చిన ప్రధాని మోదీజీకి ప్రత్యేక కృతజ్ఞతలు
- విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- ఇక లక్ష్య సాధనకు ఐక్యంగా పరుగులుతీద్దాం
- టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా సాగిన నిర్మాణ పనుల పున:ప్రారంభ సభతో ప్రజా రాజధాని అమరావతి ప్రాధాన్యత ప్రపంచానికి చేరిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అమరావతి ఆవశ్యకతను చాటిచెప్పాలనే ప్రధాని చేతుల మీదుగా పనులు పున:ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నామని ఆయన అన్నారు.

ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనుల పున:ప్రారంభ కార్యక్రమం దిగ్విజయం కావడంతో.. శనివారం సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వారసత్వ సంపద అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమం విజయవంతమవ్వడంపై హర్షం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు –రాష్ట్ర ప్రగతికి మద్దతుగా నిలుస్తామన్న ప్రధాని వ్యాఖ్యలు మరింత నమ్మకాన్ని నింపాయని ఆనందం వ్యక్తం చేశారు.

'అమరావతి ఒక నగరం కాదు... ఒక శక్తిగా మారుతుంద'న్న ప్రధాని మాటలు స్ఫూర్తిని నింపాయంటూనే.. రాష్ట్ర వృద్ధి రేటుకు అమరావతి కేంద్రంగా ఉంటుందని ప్రధాని చేసిన వ్యాఖ్యలు భవిష్యత్ రాజధానిని ఆవిష్కరించాయని ఆనందం వ్యక్తం చేశారు. నిన్నటి సభతో అమరావతి రాజధానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారని, దేశానికి అమరావతి రోల్ మోడల్‌గా రూపొందుతుందని ప్రధాని అనడం రాష్ట్రానికి గర్వ కారణమన్నారు. ప్రధాని మోదీ ప్రసంగం.. రాష్ట్ర ప్రజలపట్ల ఆయనకున్న అభిమానానికి, రాష్ట్రాభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి సభ విజయం ప్రజలందరి భాగస్వామ్యమని అంటూనే.. సభ నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం సమర్ధంగా పని చేసిందని చంద్రబాబు ప్రశంసించారు. అప్పగించిన బాధ్యతలను సమర్ధంగా నిర్వహించి.. సభ విజయవంతానికి అహరహం కృషి చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, భాగస్వామ్యపక్షాల నేతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మంత్రులు, నేతలకు అప్పగించిన పనులను బాధ్యతగా వ్యవహరించి బ్రహ్మాండంగా పని చేశారని కితాబిచ్చారు. లక్షలాది ప్రజలు పోటెత్తినా.. ఎక్కడా అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడం సంతోషాన్నిస్తోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అన్ని ప్రాంతాల ప్రజల భాగస్వామ్యంతో ఉత్సాహంగా, పాజిటివ్ దృక్పధంతో కార్యక్రమం జరిగిందని అంటూ.. రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమంతో అన్ని వర్గాల ప్రజల్లో సానుకూలత వ్యక్తమైందని మంత్రులు పార్ధసారధి, సత్యకుమార్, నాదెండ్ల మనోహర్, నారాయణలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిస్పందిస్తూ.. పనుల పున:ప్రారంభోత్సవ సభను విజయవంతం చేసినట్టే.. మూడేళ్లలో నిర్మాణాలు పూర్తిచేసి ప్రారంభోత్సవాలు జరపాలని సూచించారు. 'ఇక అంతా మీ చేతుల్లోనే ఉంది' అంటూ మంత్రి నారాయణకు ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యాన్ని నిర్దేశించారు. లక్ష్యం మేరకు పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ సీఎం చంద్రబాబుకు నివేదించారు.



## నేడు మహంకాళీ అమ్మవారి పున:ప్రతిష్ట

- పాల్గొనున్న మంత్రి నారా లోకేష్
- అనంతరం భగీరథ మహర్షి జయంతి వేడుకలకు హాజరు

అమరావతి (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు దుగ్గిరాల మండలం కేఆర్ కొండూరులోని శ్రీమహంకాళీ అమ్మవారి దేవస్థానం పున:ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4.00 గంటలకు మంగళగిరి పట్టణంలోని భగీరథ దేవాలయం వద్ద నిర్వహించనున్న భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొంటారు.

## చోదకశక్తిగా అమరావతి

- ఉద్ఘాటించిన సీఎం చంద్రబాబు నాయుడు
- సభ విజయవంతంపై అందరికీ ధన్యవాదాలు



అమరావతి (చైతన్య రథం): ప్రజా సహకారం, కేంద్రం మద్దతుతో ప్రజా రాజధాని అమరావతిని రాష్ట్రానికి చోదక శక్తిగా తీర్చిదిద్దుతానని సీఎం చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. రాజధాని అమరావతి పనుల పునప్రారంభ కార్య క్రమం విజయవంతమైన సందర్భంలో.. అందుకు సహకరించిన ప్రజలు, ప్రభుత్వా ధికార్లు, భాగస్వామ్యపక్షాలకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈమేరకు శనివారం ఎక్స్ వేదికగా పోస్టుపెడుతూ.. 'ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు, ప్రజాప్రతి నిధులు, భాగస్వామ్య పక్షాలు, సమాచా రాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన మీడియా, సోషల్ మీడియాకు కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు. ప్రజా సహకారంతో, కేంద్ర పభుత్వ మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదకశక్తిగా నిలిచేలా భవిష్యత్ నగరంగా రాజధాని అమరావతిని నిర్మిస్తాం. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధిని సాధించి.. మాకు అండ గావున్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని చెబుతున్నా. పజా కార్యక్రమం విజయవతమవ్వడం పట్ల ప్రతి ఒక్కరికీ 'పేరుపేరునా ధన్యవాదాలు' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## నేడు భగీరథ మహర్షి జయంతి


- విశాఖలోని గాజువాకలో రాష్ట్రస్థాయి జయంతి కార్యక్రమం
- పాల్గొనున్న బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత, మహర్షి విగ్రహావిష్కరణ
- విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు



అమరావతి (చైతన్యరథం): సగరుల కుల దైవం భగీరథ మహర్షి జయంతిని ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. దీనిలో భాగంగా విశాఖలోని గాజువాకలో భగీరథ మహర్షి రాష్ట్ర స్థాయి జయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పాల్గొని, ఆదివారం ఉదయం 10 గంటలకు భగీరథ మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీచేసిన విషయం విదితమే.

# చేనుమీద చీడకు ప్రేముంటుందా!?

- ఆంధ్ర రైతును నాశనం చేసిందే జగన్
- ఇప్పుడు గిట్టుబాటు ధరలంటూ కొత్త డ్రామా?
- కూటమి సర్కారుపై బురదజల్లే యత్నం ఇంకెన్నాళ్లు?
- చిచ్చు రాజకీయంతో చచ్చు మైలేజీకి తాపత్రయం
- రైతు ఆత్మహత్యలను రాష్ట్రం మర్చిపోతుందా?
- వైకాపా దారుణాలు చరిత్రనుంచి చెరిగిపోతాయా?
- వైఫల్య విధానాలు అమలు చేయమంటూ సలహాలా?



అమరావతి (చైతన్య రథం): దొంగే.. దొంగ దొంగ అంటే రాష్ట్ర జనం పిచ్చిగా నమ్మడానికి ఇప్పుడు నడుస్తున్నది వై'పాపాల కాలం కాదు, కూటమి పాలన! ఎపీలో రైతులు ఆందోళనలతో రోడ్డెక్కుతున్నారంటూ అసమర్ధ పాలకులు 'ట్వీటు'ల యుద్ధానికి తెగబడటం 'కొత్త డ్రామా'యేగానీ.. రైతుమీద ప్రేమ కాదు! అబద్ధాలను పచ్చి నిజాలుగా నమ్మించడమే కాదు, వాస్తవాలను అభూత కల్పనల్లా భ్రమింపచేయగలగడం వైకాపాలకు వెన్నతో పెట్టిన విద్యే కావొచ్చు. కలకాలం కల్లిబొల్లి కబుర్లు నమ్ముతూ కూర్చోవడానికి తెలుగజాతి ప్రజలు తెలివిలేనోళ్లు కాదు. ఆ విషయాన్ని గత ఎన్నికలలో ముఖంమీద గుద్ది చెప్పినా.. వైకాపాలు గ్రహించలేకపోవడం.. వాళ్ల తెలివితక్కువ తనానికి నిలువుటద్దం! ఐదేళ్ల పాలనా విధ్వంసంతో సస్యశ్యామల రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. అన్నదాతలను ఆత్మహత్యలకు పురిగొల్పింది జగన్ జమానా! అన్నపూర్ణ రాష్ట్రంలో అన్నదాతకు బతుకులేకుండా చేసిన డ్రామా పాలకుడు జగన్ –కూటమి పాలనలో తెప్పరిల్లుతున్న రైతును.. తన రాజకీయ మైలేజీ కోసం బలిపశువును చేయడానికి ఉపక్రమించడం సహించరాని, సహించలేని, సహించకూడని విషయం.

'ఒక్క ఛాన్స్' అంటూ జాలిమాటలతో మేకవన్నె పులి పాటవాన్ని ప్రదర్శించి గద్దెనెక్కిన జగన్ –ఐదేళ్ల జమానాలో ఆంధ్ర రాష్ట్రాన్నే కాదు, ఆంధ్ర రైతునూ ఆగమాగం చేశాడన్నది చరిత్ర చెబుతోన్న పాఠం. వైకాపా ఐదేళ్ల పాలనలో రైతులకు మిగిలింది అప్పులు... కన్నీళ్లే! బాధితుల్లో 90శాతం మంది చిన్న, సన్నకారు రైతులేననిది పచ్చి నిజం. వరి సాగు తమవల్ల కాదంటూ గోదావరి, కృష్ణా డెల్టాలో రైతాంగం పంట విరామం ప్రకటించుకున్న దుస్థితి జగన్ జమానాలోనే దాపురించిందన్న విషయాన్ని చరిత్రనుంచి చెరిపేయలేం. వరుస నష్టాలతో రాయలసీమలో వేరుశనగ రైతులు సాగునుంచే బయటికొచ్చేసిన సందర్భాలను –రాష్ట్ర రైతులోకం ఎప్పటికీ మరిచేది కాదు. మిరప రైతులకు నష్టాలను నషాళానికి అంటించిదీ జగన్ సర్కారే. తెల్ల బంగారాన్ని పండించిన పత్తి రైతు బతుకు తెల్లారిపోయేలా చేసిందీ జగన్ ప్రభుత్వమే. మునుపటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉద్యాన పంటలను కొత్త పుంతలు తొక్కించి.. ఎగుమతుల వ్యాపారం వరకూ ఎదిగిన ఉద్యాన రైతులైతే... జగన్ పేరు వింటేనే వణికిపోయిన ఉదంతాలు రాష్ట్రంలో ఎన్ని లేవు? జగన్ జమానా మునుపటి వరకూ 'నేను రైతుని' అని సగర్వంగా చెప్పుకోగలిగిన రైతాంగం.. తాన రైతునని చెప్పుకోవడానికే సిగ్గుపడి –వ్యవసాయాన్నే వదిలేసుకున్న రైతులు ఎందరు లేరు? కష్టాలకోర్చి వ్యవసాయం చేస్తున్నా కాలం కరుణించక.. సర్కారు దయతలచక –బలవన్మరణాలకు పాల్పడిన రైతుల కథలెన్నిలేవు? ఏడాదిలో రెండు, మూడుసార్లు పంటలు మునకేస్తే.. ఆపై కరవు కాటకాలు కాటేస్తే.. రూ.లక్షల్లో పెరుగుతున్న అప్పుల్ని, వాటిపై వడ్డీల్ని తలచుకుని.. పళ్లెంలో అన్నం సహించక.. కుటుంబాలకు కుటుంబాలే విషాన్ని తిన్న ఉదంతాలు ఎన్ని లేవు. ఈ ఏడాది కలిసొస్తుందని.. వచ్చే ఏడాది కలిసొస్తుందని.. వెతల బతుకులు చూసి ప్రభుత్వం కనికరించకపోతుందా? అన్న ఆశలతో సేద్యం చేసి చేసి.. అలసిపోయిన రైతులెందరు లేరు? నిస్సహాయ స్థితిలో... నమ్ముకున్న పొలంలోనే నిర్జీవులైన రైతులెందరో జగన్‌కు లెక్కలు తెలీవా? రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి సగటున 1,100 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్న ఘట్టాలు జగన్ జమానాలో కాదా? ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఏడాదికి రూ.7 లక్షలు ఇస్తామనే హామీనీ తుంగలోతొక్కి రైతు బతుకుకు అన్యాయం చేసింది వైకాపా కాదా? యజమాని మరణంతో వీధినపడిన కుటుంబాలు, పిల్లల ఆకలి తీర్చడానికి రెక్కలు ముక్కలు చేసుకుంటున్న తల్లుల కష్టాలు కళ్లున్న కబోదికి కనిపించలేదు!

"మాది రైతు కష్టం తెలిసిన ప్రభుత్వం. ఆర్బీకేల ద్వారా వారిని చేయి పట్టుకుని నడిపిస్తున్నాం. దేశంలో మరెక్కడా లేనంతగా రైతు భరోసా ద్వారా పెట్టుబడిలో 80శాతం మేమే ఇస్తున్నాం. ఆహార ధాన్యాల దిగుబడి పెరిగింది. రైతులంతా సంతోషంగా ఉన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం అద్భుతంగా మారింది. మా ఏలుబడిలో వ్యవసాయం సుసంపన్నం..." అంటూ అబద్ధాల డ్రామా పాటను భుజాన వేసుకుని.. జగన్ ఎన్ని వందల, వేలసార్లు బాకాలు ఊదలేదు. 'రైతు' అన్న పదాన్నే రాష్ట్ర చరిత్రనుంచి చెరిపేయడానికి కంకణం కట్టుకుని పాలన సాగించిన జగన్‌కు –ఈరోజు రైతు గురించి మాట్లాడే హక్కెక్కడిది? గిట్టుబాటు ధరలు లేక రాష్ట్రంలో రైతాంగం కష్టాల్లో ఉందంటూ –చిచ్చు రాజకీయంపై చచ్చు మైలేజీ ఆశిస్తున్న జగన్‌ను రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తారా? రైతు కష్టాల్లో ఉన్నాడంటూనే.. విలాసవంతమైన చలువ గదుల్లోంచి 'ట్వీటు'లు చేయడం తప్ప.. క్షేత్రస్థాయిలో రైతును కలిసి సమస్యను తెలుసుకునే ప్రయత్నం చేయగలిగాడా? 'కష్టంలో ఉన్నాను మహాప్రభో' అంటే నిద్రాహారాలు మాని కాళ్లకు చక్రాలు కట్టుకుని పరుగులు తీసే ముఖ్యమంత్రిపై బురద జల్లడమేనా? రైతుపై జగన్‌కున్న ప్రేమ? ఐదేళ్ల పాలనలో రైతుకు తీరని అన్యాయం చేసి.. అది కూటమి ప్రభుత్వానికి అన్వయించే శవ రాజకీయాలను రాష్ట్ర ప్రజలు ఉపేక్షిస్తారా? ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్నే లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి దిగేసినపుడే –రైతాంగం సైతం అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందన్న వాస్తవాన్ని ఎలా వక్రీకరిస్తారు? ఏరికోరి గద్దెనెక్కించినందుకు –ఏటా రూ.12,500 చొప్పున నాలుగేళ్లలో రూ.50 వేలు రైతు భరోసా కింద ఇస్తామని చెప్పి.. మాట తప్పిన జగన్‌కు –రైతుగురించి మాట్లాడే హక్కుంటుందా? ఇస్తానన్న మొత్తాన్ని ఎగ్గొట్టి.. అన్నదాతను వంచించి –మొక్కుబడి మొత్తాన్ని చేతిలోపెట్టిన జగన్... ఇప్పుడు రైతుల తరఫున మాట్లాడితే విశ్వసనీయత ఉంటుందా? రైతులకు వ్యక్తిగత యంత్ర పరికరాల పంపిణీ కింద తెదేపా హయాంలో రూ.700 కోట్ల రాయితీలిస్తే.. ఆ పంపిణీకి మీ హయాంలో మంగళం పాడిన మాట వాస్తవం కాదా? టార్పాలిన్లు, స్ప్రేయర్లే ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వ పాలకుడు.. పదవిపోయి రైతు తరఫున మాట్లాడితే పవిత్రుడైపోతాడా? ఉచిత సూక్ష్మపోషకాల పంపిణీకి పాతరేసి, సూక్ష్మసేద్యానికి మూడేళ్లూ ముసుగేసి, నాలుగో ఏడాదిలోనూ మొక్కుబడిగా అమలు చేసిన జగన్ –రైతుకు అన్యాయం జరిగిపోతుందని ఏ హక్కుతో మాట్లాడతారు? కౌలు రైతులను కులాల వారీగా విభజించి కొన్ని వర్గాలకే రైతు భరోసా ఇచ్చిన జగన్.. ఇప్పుడు ప్రదర్శించే కపట విన్యాసాలతో రైతు పక్షపాతి అయిపోతారా? రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి.. రైతును రాజును చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తోన్న కృషి కళ్లున్న కబోదులకు కనిపించకపోవడం దురదృష్టకరం. సేద్యాన్ని సాంకేతికతతో మేళవించి.. నదుల అనుసంధానంతో వ్యవసాయక ప్రాంతాన్ని పదునుదేల్చాలన్న కూటమి సారథి చంద్రబాబు ప్రణాళికలు అసమర్థులకు అర్థంకావన్న విషయం –పోలవరాన్ని గోదారి పాల్జేసినపుడు.. అమరావతిని భ్రమరావతిగా ప్రచారం చేసినపుడే అర్థమైంది. రాష్ట్ర ప్రజలిచ్చిన తీర్పుతోనైనా బుద్దెరిగి.. రాష్ట్ర ప్రగతికి కృషి చేయకున్నా కాంక్షించడం నిజమైన రాజకీయ నాయకుడి లక్షణం. జగన్‌కు ఈ జన్మలో తత్వం బోధపడేట్టు లేదు!!

---

- భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి ప్రభుత్వం సిద్ధం
- యువత ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలి
- కేఎల్ యూనివర్శిటీ ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్‌లో మంత్రి కొల్లు రవీంద్ర

## విద్యార్థుల నైపుణ్యాలకు పదను పెట్టేలా..

# విద్యావ్యవస్థలో సమూల మార్పులు



అమరావతి (చైతన్యరథం): విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విద్యార్థులు మార్కుల కోసం పోటీ పడడం కాకుండా నైపుణ్యాలు పెంచుకునేలా విద్యా విధానంలో మార్పులు తీసుకొస్తున్నామన్నారు. గతంలో ప్రాక్టికల్ నాలెడ్జిని దూరం చేసి కేవలం థియరీకి పరిమితం చేశారన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ నిర్వహించామని గుర్తు చేశారు. తాడేపల్లిలోని కె.ఎల్.యూనివర్శిటీ ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్‌లో మంత్రి రవీంద్ర పాల్గొన్నారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్లో ప్లేస్‌మెంట్ పొందిన విద్యార్థులకు మెమెంటోలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ అద్భుతమైన ఫలితాలు అత్యుత్తమమైన దూరదృష్టి, క్రమశిక్షణ, పట్టుదలతో మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు. గతంలో ఐటీ గురించి, విజన్ 2020 గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడితే చాలా మంది హేళన చేశారు. కానీ నేడు ఆ ఫలితాలు హైదరాబాద్ రూపంలో కళ్ల ముందు కనిపిస్తున్నాయి. నాడు చంద్రబాబు చూపిన మార్గం నేడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు విద్యార్థులు ఐటీని శాసించే స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు విజన్ 2047 రూపొందించడంతో పాటుగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరించేందుకు అవసరమైన మార్గాలు చూపించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు అడుగులు వేస్తున్నారని మంత్రి రవీంద్ర తెలిపారు.

### ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలి

చంద్రబాబు విజన్ గురించి తెలుసుకుని ఆదిశగా అడుగులు వేసినట్లు ప్రధాని నరేంద్ర మోదీ కూడా తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రాన్ని పునర్నిర్మించుకునే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. యువత కూడా ఆ మహత్కార్యంలో భాగస్వాములు కావాలి. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త ఉండాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకుంది. ఇక్కడున్న యువత ఉద్యోగాలు చేయడంతో పాటుగా.. ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని మంత్రి రవీంద్ర ఆకాంక్షించారు.

ఐదేళ్ల వైసీపీ పాలన సృష్టించిన విపత్కర పరిస్థితుల నుండి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాం. పోలవరం నిర్మాణంతో వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు అడుగులు వేస్తూనే.. భవిష్యత్ నిర్మాణం దిశగా అమరావతి పనులు చేపట్టాం. సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లినపుడే సరికొత్త విజయాలు సాకారమవుతాయి.రాష్ట్రంలో అపారమైన ఖనిజ సంపద ఉంది. మన వద్ద లభించే ఖనిజాలను నేరుగా ఎగుమతి చేయడం కాకుండా.. విలువ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి మరింత ఆదాయం సముపార్జించేలా చూడాలి. అందుకోసం భూగర్భ వనరులశాఖ మంత్రిగానా వంతు కృషి నేను చేస్తున్నాను. విద్యార్థి దశలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి. ఉద్యోగాలు పొందిన వారు, మెరుగైన ఉపాధి దక్కించుకున్న వారు తమ తోటివారిని కూడా ప్రోత్సహించాలి. అప్పుడే ముఖ్యమంత్రి ప్రకటించిన పీ 4 కార్యక్రమం విజయవంతం అవుతుంది. కె.ఎల్.యూనివర్శిటీ ఇలాంటి మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు.

# రైతులపై జగన్ మొసలి కన్నీరు



- అధికారంలో ఉన్న ఐదేళ్లు ఏనాడైనా పట్టించుకున్నారా?
- రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- మంత్రి డోలా స్పష్టీకరణ
- రైతులకు యంత్ర పరికరాలు పంపిణీ

మర్రిపూడి (చైతన్యరథం): రైతులపై వైసీపీ అధినేత జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. శనివారం ప్రకాశం జిల్లా మర్రిపూడిలో రైతులకు యంత్ర పరికరాలు, స్ప్రేయర్లు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులపై కపట ప్రేమ చూపిస్తూ జగన్‌రెడ్డి కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు జగన్ ఏనాడైనా రైతుల గురించి పట్టించుకున్నారా? వైసీపీ పాలనలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

ఐదేళ్ల పాలనలో విత్తనం నుంచి విక్రయం వరకు రైతుల్ని దగా చేసింది జగన్ రెడ్డి కాదా? ప్రాజెక్టు గేట్లకు కనీసం గ్రీజు పెట్టలేని వాళ్లుకూడా వ్యవసాయం, రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదం. మాది రైతు సంక్షేమ ప్రభుత్వం. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే మా ప్రభుత్వ ధ్యేయం. అన్న దాతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని విధాల అండగా ఉన్నారని మంత్రి డోలా స్పష్టం చేశారు.

# ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తున్నాం

- రైతులను అన్ని విధాలా అండగా ప్రభుత్వం
- బెంగళూరులో ఫుల్‌టైమ్, తాడేపల్లి ప్యాలెస్‌లో పార్ట్‌టైమ్ ఉండే జగన్‌కు రాష్ట్రం గురించి ఏమి తెలుసు?
- కళ్లున్న కబోధిలా జగన్‌రెడ్డి తీరు
- మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ళ వైసీపీ పాలనలో పండించిన పంటలకు మద్దతు ధర కల్పించకుండా వారి కష్టం నుంచి కూడా కమీషన్లు తీసుకున్న నీచ చరిత్ర వైసీపీ నేతలదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. మట్టిని దైవంగా, పైరుని ప్రాణంగా భావించే రైతన్న ఐదేళ్ళ వైసీపీ పాలనలో నా పార్టీ నేతల వైఖరి కారణంగా ఒక్క రోజు కూడా సంతోషంగా ఉన్న దాఖలాలు లేవు. ఆరుగాలం శ్రమించి రైతు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలన్నా వైసీపీ నేతలకు జే ట్యాక్స్ కట్టాల్సిన పరిస్థితి నాడు ఉండేది. నేడు పంటలను నేరుగా అమ్ముకోవడంతో పాటు 24 గంటల్లోపు చెల్లింపులు చేస్తూ రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. మార్కెట్‌లో ధర తక్కువ ఉన్న పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా, ఇతర శాఖల ద్వారా కొనుగోలు చేస్తూ రైతుల్ని ప్రభుత్వం ఆదుకుంటోంది. జగన్‌రెడ్డి ఒకసారి ప్యాలెస్ నుంచి బయటికి వచ్చి చూస్తే వాస్తవాలు తెలుస్తాయి. బెంగళూరులో ఫుల్‌టైమ్, తాడేపల్లి ప్యాలెస్‌లో పార్ట్‌టైమ్‌గా కాలం గడుపుతున్న జగన్‌కు రాష్ట్రంలో జరిగే వాటి గురించి ఏమి తెలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.

## రైతులకు అన్యాయం చేయమంటారా?

మిర్చికి మద్దతు ధర రూ.11,781 ఉంటే ప్రస్తుత మార్కెట్‌లో ధర 13,300 పలుకుతోంది. అంటే అంతకన్నా తక్కువ ఇచ్చి రైతులను రోడ్డున పడవేయ్యాలన్నది వైసీపీ కుట్ర. ప్రత్తికి రూ. 7,121 ఎంఎస్‌పీ ఉంటే మార్కెట్‌లో రూ.8 వేల వరకు ఉంది, శెనగ రూ.5,650 ఎంఎస్పీ ధర ఉంటే మార్కెట్‌లో 5,661 నుంచి 6,249 పలుకుతోంది. అంటే వీటిని ఎంఎస్‌పీకి కొని రైతులకు అన్యాయం చేయమంటావా జగన్ అని మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు.

## కబోధిలా జగన్

మార్కెట్‌లో ధరలు పడిపోతే గతంలో జగన్ ప్యాలెస్‌లో పబ్జీ ఆడుతూ కాలక్షేపం చేసేవాడు. రైతుల కష్టం తెలిసిన మేము కూటమి ప్రభుత్వంలో ఆ విధంగా చేయటం లేదు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని రైతులను ఆదుకుంటున్నాం. కందుల ధర రూ.6,500కు పడిపోతే రూ.7,550 చొప్పున 55 వేలకు పైగా మెట్రిక్ టన్నులు, మినుములు రూ. 6 వేల 300 మార్కెట్ ధర ఉండగా రూ.7,400 ధర చొప్పున 18.02 మెట్రిక్ టన్నులు, పెసలు 7,800 మార్కెట్‌లో ధర ఉంటే 8,682 చొప్పున 5,476 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశాం. ఇంకా కొనడానికి సిద్ధంగా ఉన్నాం. కళ్లున్న కబోధిలా మాట్లాడుతున్న జగన్‌కు ఇవేమీ కనిపించడంలేదా అని మంత్రి అచ్చెన్నాయుడు నిలదీశారు.

టమాటాకు కనీస మద్దతు ధర లేకపోయినప్పటికీ రైతులను ఆదుకోవడం కోసం ధర తగ్గినప్పుడల్లా రైతు బజార్ల ద్వారా విక్రయించి రైతులకు అండగా నిలబడుతున్నాం. పత్తికి సంబంధించి సీసీఐ ద్వారా 14 వందల కోట్ల రూపాయిల విలువైన పంటను కొనుగోలు చేశాం. పొగాకు బోర్డు ద్వారా పొగాకు ధరలను ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నాం. బోర్డు అధికారులతో సంప్రదింపులు జరిపి 20 కి.మీ మేర రవాణా ఖర్చులు కూడా భరించేలా చర్యలు తీసుకున్నాం. రైతులు సంతోషంగా ఉండడం ఇష్టం లేకే బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని జగన్ అసత్య ప్రచారాలు సాగిస్తున్నాడు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని వైసీపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఐదేళ్ల పాలనలో ఖర్చు చేసింది కేవలం రూ.1525 కోట్లు మాత్రమే. కూటమి ప్రభుత్వం ఈ పదినెలల కాలంలోనే రూ.6వేల కోట్ల రూపాయల మేర ధరల స్థిరీకరణ కింద ఖర్చు చేసింది. జగన్ చేసిన నిర్వాకాలకు ఇప్పటికీ, ఎప్పటికీ రైతు ద్రోహిగా నిలిచిపోతాడని మంత్రి అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

# అంతర్జాతీయస్థాయి రాజధానిగా అమరావతి

- ప్రధాని సభతో అనుమానాలన్నీ పటాపంచలు
- అమరావతి సభ సక్సెస్‌తో రాష్ట్రవ్యాప్తంగా సంతోషం
- రాబోయే కాలంలో ఏఐ, ఐటీ, క్వాంటం కంప్యూటింగ్‌లకు కేరాఫ్‌గా వర్ధిల్లుతుంది
- ప్రధాన మంత్రే స్వయంగా సీఎం చంద్రబాబు పనితనానికి కితాబిచ్చారు
- మీడియాతో మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి (చైతన్యరథం): అమరావతి పునః ప్రారంభ సభ అంచనాలు మించి విజయవంతమయిందని, అందుకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సంతోషించారని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. విజయవాడలోని మంత్రి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతిని దేవతల రాజధాని అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారన్నారు. దేవతలు సంచరించే చోట రాక్షసులు కూడా ఉండటం సహజమన్నారు. 5 కోట్ల మంది ఆంధ్రుల మద్దతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉందని మంత్రి స్పష్టం చేశారు. అమరావతిని భవిష్యత్తులో ఏఐ, ఐటీ, క్వాంటం కంప్యూటింగ్‌లకు కేంద్రంగా వర్ధిల్లేలా ముఖ్యమంత్రి అభివృద్ధి చేస్తారన్నారు. రూ. 58,000 కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాన మంత్రి వేదిక నుంచి ప్రారంభించారన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ అనుభవంతో గాడిలో పెట్టగలరని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమన్నారు.

## వైసీపీ నేతలు పశ్చాత్తాపం వ్యక్తం చేయాలి



ముఖ్యమంత్రి చంద్రబాబును చూసి స్ఫూర్తి పొందానని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ అనటం ముఖ్యమంత్రి గొప్ప పనితనానికి నిదర్శనమన్నారు. దేశాన్ని గాడిలో పెట్టిన ఏకైక ప్రధాని మోదీ అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి విషయంలో ప్రధాన మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు రాజధాని ప్రజలను నానా రకాలుగా ఇబ్బంది పెట్టి, అమరావతి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. అమరావతిని భ్రమరావతి అని గత పాలకులు విమర్శలు చేశారన్నారు. అమరావతి పునః ప్రారంభానికి ఆహ్వానించినా వైసీపీ నేతలు రాలేదన్నారు. అమరావతి ప్రాధాన్యతను, అవసరాన్ని ఇప్పటికైనా వైసీపీ నేతలు గుర్తించాలన్నారు. అమరావతి పునః ప్రారంభ పనులు చాలా గొప్పగా మొదలయ్యాయన్నారు. అమరావతిపై విషం చిమ్మిన గత పాలకులు, స్వార్ధపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలన్నారు. అలా చేస్తే తెలుగు ప్రజలు క్షమించక పోయినా కనీసం దేవుడైనా వారిని క్షమిస్తాడేమోనన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తితోపాటు, పోలవరం– బనకచర్ల నదుల అనుసంధాన ప్రాజెక్టు కూడా సాధ్యమేనని ముఖ్యమంత్రి నిరూపించారన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తారన్నారు.

యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అమరావతి పునః ప్రారంభ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలాదిమంది ప్రజలు గ్రామాల్లోనే ఉండిపోయారన్నారు. సభలో చంద్రబాబు పనితీరుపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర అభివృద్ధిపై ఆయనకు ఉన్న కమిట్‌మెంట్‌ను తెలియజేస్తుందన్నారు. అమరావతి శక్తిని సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోదీ గుర్తించి కీర్తించారన్నారు. అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఏదైనా కుట్ర ఉంటే పోలీసుల విచారణలో బయటపడుతుందన్నారు. ప్రధాని మోదీ సభతో .. ఇప్పటి వరకు అమరావతి రాజధానిపై ఉన్న అనుమానాలు పటాపంచలు అయిపోయాయని, దీన్ని రాష్ట్ర ప్రజలతోపాటు అందరూ గుర్తించారన్నారు. అమరావతి అంటే గత ప్రభుత్వానికి కడుపు మంట అని ఎద్దేవా చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

# అమరావతి సభ దిగ్విజయం..
# వైసీపీ మూకలో కలవరం

- ఆ భయంతోనే పిచ్చి ప్రేలాపనలు
- ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా జగన్ పార్టీ నేతల పగటి కలలు
- ప్రపంచస్థాయి రాజధానికి బలమైన పునాది పడింది
- ఆపటం ఎవరితరం కాదు
- మంత్రి సత్యకుమార్ ఉద్ఘాటన

అమరావతి (చైతన్యరథం): అమరావతితో జరిగిన రాజధాని పనుల పున:ప్రారంభ సభ భారీ స్థాయిలో విజయవంతం కావటంతో దిక్కుతోచని స్థితిలో పడ్డ వైసీపీ నేతలు పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. నిర్వహణా పరంగాను, ప్రధాని నరేంద్ర మోదీ హామీల పరంగాను అమరావతి సభ గ్రాండ్ సక్సెస్ కావటం..వైసీపీలో వణుకు పుట్టించిందనే విషయం స్పష్టమైందన్నారు. దీనిపై వైసీపీ నేతల స్పందన వారిలో నెలకొన్న కలవరాన్ని బయటపెడుతోందన్నారు.

### వారికి ఎన్నటికీ బుద్ధిరాదు

అమరావతి పున:నిర్మాణ సభకు సంబంధించి పలు అంశాలపై దాదాపు రెండు గంటల పాటు మాట్లాడిన వైసీపీ నేతలు.. అప్పటి ప్రతిపక్ష నాయకుడి హెూదాలో జగన్మోహన్ రెడ్డి రాజధాని అమరావతికి మద్దతుగా అసెంబ్లీలో ఎందుకు మాట్లాడారో చెబితే బాగుండేదన్నారు. అప్పుడు ఆయన అవగాహన లేక మద్దతిచ్చారనీ, తర్వాత జ్ఞానోదయమై మూడు రాజధానుల పల్లవి అందుకున్నారనీ వివరణ ఇచ్చి ఉంటే బాగుండేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వైసీపీ మూడు రాజధానుల పల్లవిని గతేడాది ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు నిర్ద్వందంగా తిరస్కరించిన వాస్తవాన్ని తెలుసుకోలేని ఆ పార్టీకి ఎన్నటికీ జ్ఞానోదయం కాదనే విషయాన్ని వారి మాటల ద్వారా వారే వెల్లడించుకున్నారని మంత్రి సత్యకుమార్ ఎద్దేవా చేశారు.

### పుట్టగతులుండవనే భయం

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రాజధానిని నిర్మిస్తామంటున్న కూటమి ప్రభుత్వ హామీలో లొసుగులు వెతకటానికి వైసీపీ విఫలయత్నం చేసింది. ఒక నూతన రాజధాని నిర్మాణాన్ని చేపట్టినపుడు ప్రపంచ ప్రమాణాలతో ముందుకు సాగడం తప్పా? ఆ మేరకు రానున్న మూడేళ్లలో చేపట్టదలచిన ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం నడుం బిగించడం తప్పా? వీటికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేయడం తప్పా? మూడేళ్లలో ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తామని ముఖ్యమంత్రి గానీ, కూటమి నేతలు గాని అన్నారా? కేవలం మూడేళ్లలోనే అలా చేయడం



సాధ్యం కాదన్న విషయం తెలియనంత అమాయకులా కూటమి నేతలు? వాస్తవంలో...దాదాపు 50,000 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రస్తుత నిర్మాణాలు పూర్తయితే ప్రపంచ స్థాయి రాజధానికి అంకురార్పణ జరుగుతుందని, దానితో వైసీపీకి ఇక పుట్టగతులుండవనే భయం జగన్ రెడ్డిని, ఆయన పార్టీ నేతలను ఆందోళనకు గురిచేస్తోంది. అందువల్లే వారు అమరావతి నిర్మాణం విఫలం కావాలని ప్రార్థనలు చేస్తున్నారు. ఒకసారి సఫలమైన వారి కుట్ర మరోసారి నెరవేరదని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు.

### ప్రజల ఆకాంక్షలతో చెలగాటం

రాజధాని నిర్మాణం రాష్ట్ర ఆర్థిక ప్రగతికి చోదక యంత్రం(ఇంజన్)లా పనిచేస్తుంది. ఈ కారణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు విస్తృత ప్రణాళికలు రూపొందించారు. వాటికి ప్రధాని నరేంద్ర మోదీ పూర్తి మద్దతు ప్రకటించారు. ఇద్దరు సమర్థులైన నాయకులు ఈ దిశగా భుజం..భుజం కలిపి పనిచేయడం జగన్‌రెడ్డి బృందానికి రుచించడం లేదు. అందుకనే వైసీపీ నేతలు పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారు. రాష్ట్ర ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు గతంలో భారీగా మద్దతునిస్తే జగన్ రెడ్డి, ఆయన బృందగణం చేసిందేమిటి? స్వప్రయోజనాల కోసం రాష్ట్ర వనరుల్ని పూర్తిగా దోచుకున్నారు. పోటీలుపడి మరీ రాష్ట్రంలోని మూడు ప్రాంతాలపై దాడులు చేసి కొల్లగొట్టారు. మూడు రాజధానులంటూ ఒక్కటీ లేకుండా చేసి జగన్ రెడ్డి కుటుంబ విలాసవంతమైన జీవనం కోసం ప్రజా ధనం రూ.500 కోట్లను దుర్వినియోగం చేసి విశాఖ తీరంలో జగన్ మహల్‌ను నిర్మించుకున్నారు. వైసీపీ నేతల ఈ దోపిడీని గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు నిర్ద్వందంగా తిరస్కరించారు. ఈ చారిత్రాత్మక తీర్పు సందేశాన్ని గ్రహించలేని వైసీపీ నాయకులు ఇంకా ప్రజల ఆశలు, ఆశయాలతో నిస్సిగ్గుగా చెలగాటమాడుతున్నారు. వారి తలపై వారే భస్మాసుర హస్తాన్ని పెట్టుకుంటున్నారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి బలమైన పునాది పడింది. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు అంచనాల మేరకు నిర్మాణం జరుపుకునే అమరావతిని ఎవరూ అడ్డుకోలేరు. దీని వైఫల్యం కోసం ప్రార్థనలు చేస్తూ, కలలు కంటున్న వైసీపీ రాక్షస గణం.. రాష్ట్ర ప్రజల చేతుల్లో మరోమారు హతులవుతారు.. భవిష్యత్‌లో ప్రతిసారీ అవుతూనే ఉంటారని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ప్రతి ఫిర్యాదు పరిశీలించి పరిష్కరిస్తాం
- ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- మర్రిపూడిలో ప్రజల నుంచి వినతుల స్వీకరణ




ప్రకాశం/మర్రిపూడి (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా మర్రిపూడి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా... మంత్రి డోలా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. తాజా గ్రీవెన్స్‌లో మొత్తం 250కి పైగా ప్రజల నుంచి వినతులు స్వీకరించాం. వాటిలో 100కి పైగా రెవిన్యూ సమస్యలే ఉన్నాయి. వీటిపై జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడితే పరిష్కరిస్తామని చెప్పారు. 25 రెవెన్యూ వినతులు పరిష్కరించాం, మరో 70 వినతులు 15 రోజుల్లో పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు. గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ వంటి సమస్యలు కూడ త్వరలో పరిష్కరిస్తాం. భూ ఆక్రమణల ఫిర్యాదులపై విచారణ జరిపి నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సోమవారం పొన్నూరులో రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహిస్తున్నారు, ఐవీఆర్ఎస్ ద్వారా కాల్ చేసి ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అమరావతి పున : ప్రారంభ సభకు వచ్చిన జన సందోహం చూసి వైసీపీ నేతలకు కళ్ళు బైర్లు కమ్మాయి. రూ.49 వేల కోట్ల పనులతో అమరావతికి పునరుజ్జీవం మొదలైంది. ప్రధాని మోదీ సహకారం, సీఎం చంద్రబాబు విజన్‌తో ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి రూపుదిద్దుకోవడం తథ్యం. అమరావతి, పోలవరం నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్ రూపు రేఖలు మారనున్నాయని మంత్రి డోలా అన్నారు.

### ఐదు జీజీహెచ్‌లకు సూపరింటెండెంట్లు

# ఆరు మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్

**- కొత్త నియామకాలపై ఉత్తర్వులు విడుదల**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని పలు జనరల్ ఆస్పత్రులకు సూపరింటెండెంట్‌లు, మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్‌ను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం ఐదు జనరల్ ఆస్పత్రులకు సూపరింటెండెంట్‌లు, ఆరు మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్ నియమితులయ్యారు. ఒంగోలు జీజీహెచ్, శ్రీకాకుళం జీజీహెచ్, విజయవాడ జీజీహెచ్, తిరుపతి జీజీహెచ్, మచిలీపట్నం జీజీహెచ్‌లకు కొత్తగా సూపరింటెండెంట్‌ల నియామకం జరిగింది.

అలాగే విశాఖ ఏఎంసీ, నెల్లూరు ఏసీఎస్ఆర్ కాలేజ్, కాకినాడ జీఎంసీ, నంద్యాల జీఎంసీ, కడప గవర్నమెంట్ కాలేజ్, స్విమ్స్ మెడికల్ కాలేజ్‌కు ప్రిన్సిపాల్స్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### కొత్త సూపరింటెండెంట్లు వీరే

| | |
|---|---|
| కేవీ సుబ్రమణ్యం | - ఒంగోలు జీజీహెచ్ సూపరింటెండెంట్ |
| అమూల్య | - శ్రీకాకుళం జీజీహెచ్ సూపరింటెండెంట్ |
| ఏ వెంకటేశ్వర రావు | - విజయవాడ జీజీహెచ్ సూపరింటెండెంట్ |
| ఏ.రాధ | - తిరుపతి జీజీహెచ్ సూపరింటెండెంట్ |
| వి.మన్మధరావు | - మచిలీపట్నం జీజీహెచ్ సూపరింటెండెంట్ |

### కొత్త ప్రిన్సిపాల్స్ వీరే

| | |
|---|---|
| కేవీఎస్ఎం సంధ్య దేవి | - విశాఖ ఏఎంసీ ప్రిన్సిపాల్ |
| జీ రాజేశ్వరి | - నెల్లూరు ఏసీఎస్ఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ |
| ఏ విష్ణువర్ధన్ | - కాకినాడ జీఎంసీ ప్రిన్సిపాల్ |
| ఏ సురేఖ | - నంద్యాల జీఎంసీ ప్రిన్సిపాల్ |
| టి .జమున | - కడప గవర్నమెంట్ కళాశాల ప్రిన్సిపాల్ |
| రవి ప్రభు | - స్విమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ |

# రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు

**- కొన్ని చోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో వర్షాలు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని, ఇవి వచ్చే బుధవారం వరకు కొనసాగనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు.

ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ, సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదన్నారు.

బలమైన ఈదురుగాలులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు రానున్న రెండు రోజులు ఉష్ణోగ్రతలు 41.5 – 43 డిగ్రీత మధ్య నమోదయ్యే అవకాశం ఉందన్నారు. శనివారం తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 42.8 డిగ్రీలు, ప్రకాశం జిల్లా బోట్లగూడూరులో 41.5 డిగ్రీలు, పల్నాడు జిల్లా క్రోసూరులో 41 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. ఎండతీవ్రంగా ఉండి బయటకు వెళ్లేప్పుడు తలకు టోపీ, ముఖానికి కర్చీఫ్ కట్టుకోవాలి. గొడుగు ఉపయోగించాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని కూర్మనాథ్ సూచించారు.

# త్వరలో ఏపీకి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ

- ఏపీ, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ
- ముంబాయిలో వేవ్స్ సమ్మిట్ 2025లో సంతకాలు
- ఏఐ, వీఎఫ్ఎక్స్, గేమింగ్, వినోద రంగాలకు ఊతం
- దేశంలో మొట్టమొదటిదన్న మంత్రి కందుల దుర్గేష్
- పర్యాటకానికి మరింత ప్రోత్సాహం: ఎండీ ఆమ్రపాలి
- ప్రపంచ కంటెంట్ పవర్‌హౌస్ దిశగా మైలురాయి
- ఏపీ సహకారం ఆనందంగా ఉంది: క్రియేటివ్ ట్యాండ్





అమరావతి (చైతన్యరథం): భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్ మెంట్ సిటీని రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ముంబాయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మి ట్-2025లో ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ కుదిరిందని మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 1 నుంచి 4వ తేదీ వరకు తొలిసారి ఇండియాలో ప్రత్యేకించి ముంబాయిలో జరుగుతున్న ప్రతిష్టాత్మక వేవ్స్ (ది వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్) సమ్మిట్ - 2025లో ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ జరిగిందని తెలిపారు. ఈ ఎంవోయూ ద్వారా ఏపీకి వచ్చే సందర్శకులు లీనమయ్యేలా థీమ్ పార్క్ లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటు కానున్నాయని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. అంతేకాక ఉద్యోగ సృష్టి, నైపుణ్య అభివృద్ధి, పర్యాటకం, డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ ఎంవోయూ దోహదం చేస్తుందని వివరించారు. ప్రస్తుతం మంత్రి కందుల దుర్గేష్ వియత్నాంలో ఉండటంతో పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, క్రియేటివ్ ల్యాండ్ స్టూడియోస్ వ్యవస్థాపకురాలు, క్రియే టర్స్ ఇంక్ లండన్ చైర్మన్ సాజన్ రాజ్‌కురుప్, హాలీవుడ్ నుంచి గ్లోబల్ అడ్వైజరీ బోర్డు ప్రతినిధులు డేవిడ్ ఉంగర్, సీఈవో ఆర్టిస్ట్స్ ఇంటర్నేషనల్, గ్లోబల్‌గేట్ మేనేజింగ్ డైరెక్టర్ విలియం ఫైఫర్, నికోలస్ గ్రానాటినో చైర్మన్ నోవాక్వార్క్‌లు ఈ ఎంవోయూపై సంతకా లు చేశారు. ఇటీవలే క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ప్రతినిధులు వెలగపూడి సెక్రటేరియట్ లోని మంత్రి పేషీలో ఈ విషయంపై చర్చించారు. మంత్రి సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకు న్నారు. వేవ్స్ రౌండ్ టేబుల్‌ను సందర్శించిన పలువురు ప్రముఖులు, హాలీవుడ్ గ్లోబల్ అడ్వైజరీ నుంచి కొంతమంది ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే రూ.300 కోట్ల కేంద్ర నిధులను రాబట్టారు. పర్యాటక రం గంలో రూ.1200 కోట్లకు పైగా పెట్టుబడులు రాబట్టి 8 ఎంవోయూలు కుదుర్చుకున్నా రు. తద్వారా వేలాది సంఖ్యలో యువతకు ఉపాధి దక్కనుంది. తాజా ఒప్పందంతో మరింత మంది యువతకు ఉపాధి కలిగే అవకాశం ఉంది. వియత్నాం పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ ఈ అంశంపై మాట్లాడుతూ క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో భాగ స్వామ్యం అనేది రాష్ట్రాన్ని చలనచిత్ర, వినోద పర్యాటకం అభివృద్ధికి తాము చేసిన ప్రయ త్నాలలో ఒక ఉత్తేజకరమైన మైలురాయిని సూచిస్తుంద న్నారు. ఈ అవగాహన ఒప్పందం మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కంటే మించినదని పేర్కొన్నారు. ప్రతిభ, ఆవిష్కరణ, పర్యాటక అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించేందుకు ఇది దోహదపడ నుందన్నారు. క్రియేటర్ ల్యాండ్ ఏర్పాటు చేసే ప్రపంచస్థాయి ప్రొడక్షన్ హబ్ ద్వారా వినోద ఆర్థిక వ్యవస్థ పెరగడమే గాక థీమ్ పార్కులు, ప్రేక్షకులు లీనమయ్యేలా జోన్‌లు, ప్రపంచ ఉత్పత్తి కేంద్రాల ద్వారా సందర్శకుల అనుభవాలను కూడా మారుస్తుందన్నారు. ఈ సాంస్కృతిక, ఆర్థిక పరివర్తనకు నాయకత్వం వహిస్తుందన్నందుకు గర్వపడుతున్నామ న్నారు. ఈ సహకారం వైవిధ్యమైన, అధిక-నాణ్యత ఉత్పత్తికి తమ నిబద్ధతకు మద్దతు ఇస్తుందన్నారు. అత్యాధునిక సాంకేతికత, అసాధారణమైన కంటెం ట్‌తో నడిచే ఏవీజీసీ, వీఎఫ్ఎక్స్ సహా మీడియా, వినోద రంగానికి ప్రోత్సా హాన్ని అందిస్తుందన్నారు. డిజిటల్ వినోదంలో కొత్త ప్రమాణాలను నెలకొ ల్పడం, పరిశ్రమ, వినియోగదారులతో మరింత అర్థవంతమైన మార్గాల్లో కనెక్ట్ అవ్వడం లక్ష్యంగా ఈ ఎంవోయూ కుదుర్చుకున్నట్లు వివరించారు.

### రూ.10 వేల కోట్ల పెట్టుబడులు

పూర్తి వివరాలు పరిశీలిస్తే క్రియేటర్ ల్యాండ్ 5-6 ఏళ్లల్లో రూ.8000 - 10,000 కోట్ల మధ్య పెట్టుబడులను ఆకర్షిస్తుందని అంచనా వేయబడింది. ఇది ఏఐ ఆధారిత రియల్ టైమ్ రెండరింగ్, వాల్యూమెట్రిక్ క్యాప్చర్ టెక్నాలజీలు, ఇమ్మర్సివ్ థీమ్ పార్కు లు, గేమింగ్ జోన్‌లు, ఎస్పోర్ట్స్ అరీనాలు, గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు, వీఎఫ్ ఎక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గేమింగ్, ఇమ్మర్సివ్ స్టోరీ టెల్లింగ్‌లో యువతకు నైపు ణ్యం కల్పించడానికి క్రియేటర్ ల్యాండ్ అకాడమీ ద్వారా ఆధారితమైన వర్చువల్ స్టూడి యో కాంప్లెక్స్‌ను రూపొందించడానికి ఉపయోగపడు తుంది. అంతేగాక ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని మిగిలిన ప్రాంతాల నుంచి సృజనాత్మక, సాంకేతిక డొమైన్‌లలో నైపు ణ్యం, ఉపాధి అవకాశాల కు మార్గం కానుంది. అంతేగాక ఏఐ, ఆర్‌అండ్‌డీ, వీఎఫ్ఎక్స్, గేమింగ్, వినోదం, టెక్, పర్యాటక రంగా లలో 1,50,000కు పైగా కొత్త ఉద్యోగాలను కల్పిం చేందుకు అవకాశం ఉంది. భారతదేశాన్ని తమ నిర్మాణ కేంద్రంగా మార్చుకు నేందుకు ప్రపంచవ్యా ప్తంగా ఈ తరహా 20కి పైగా స్టూడియోలు నిర్మించేం దుకు క్రియేటివ్ ల్యాండ్ చర్చలు జరుపుతోంది.

### క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలు

పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. తద్వారా రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడుతున్నామన్నారు. వినోద మౌలిక సదుపాయాలు, ప్రతిభ నైపు ణ్యాలు, పర్యాటకం కలిసి జీవనోపాధిని సృష్టించడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థను పెంచడానికి, ప్రపంచ సృజనాత్మక పటంలో ఆంధ్రప్రదేశ్ ప్రొఫైల్‌ను పెంచడానికి ఇది ఒక సమగ్ర దృక్పథాన్ని అందిస్తుందని వివరించారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు సమ్మిళిత వృద్ధిని ఎలా నడిపిస్తాయో చెప్పడానికి ఇది ఒక బ్లూ ప్రింట్‌గా తాము భావిస్తున్నామని వివరించారు.

### క్రియేటర్ ల్యాండ్ ఒక సృజనాత్మక ఉద్యమం

క్రియేటివ్ ల్యాండ్ ఆసియా వ్యవస్థాపకుడు, చైర్మన్ సాజన్ రాజ్‌కురుప్ మాట్లాడు తూ క్రియేటర్ ల్యాండ్ అనేది ఒక గమ్యస్థానం మాత్రమే కాదు..ఒక సృజనాత్మక ఉద్య మంగా అభివర్ణించారు. ఏపీ యొక్క దార్శనిక నాయకత్వంతో చేతులు కలపడం ద్వారా తాము వినోదం, విద్య, ఆవిష్కరణల భవిష్యత్తును నిర్మిస్తున్నామన్నారు. సందర్శకులు లీనమయ్యే అనుభ వాల నుంచి ఏఐ నేతృత్వంలోని కథ చెప్పడం వరకు, క్రియేటర్ ల్యాండ్ సాంకేతికతను సంస్కృతితో, ప్రపంచ ప్రతిభను భారతీయ ఊహతో మిళితం చేస్తుందన్నారు. భారతదేశాన్ని వినోద మౌలిక సదుపాయాలు, ఐపీ సృష్టి యొక్క ప్రపంచపటంలో ఉంచే దిశగా ఇది మా సమష్టి అడుగు అన్నారు. ప్రపంచ కంటెంట్ పవర్ హౌస్‌గా మారే దిశగా భారతదేశం ప్రయాణంలో ఈ సహకారం ఒక మైలురాయిగా పేర్కొన్నారు. సాంకేతిక త, సృజనాత్మ కత, మౌలిక సదుపాయాలను సమగ్రప రచడం ద్వారా వినోద మౌలిక సదుపాయాలలో ప్రపంచ నాయకుడి స్థానంలో భారతదేశాన్ని నిలిపేం దుకు ఇది ఒక అడుగుగా అభివర్ణించారు. భారతదేశాన్ని డిజిటల్ సృజనాత్మకత, ఉపాధి, సాంస్కృతిక దౌత్యానికి కేంద్రంగా మార్చాలనే తమ ఆలోచనకు ఆంధ్రప్రదేశ్ నాయకత్వం దోహదపడటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# క్రీడాకారుల జీవిత భద్రతకు భరోసా

- రాత పరీక్ష లేకుండానే ఉద్యోగావకాశాలు
- స్పోర్ట్స్ కోటా కింద 3 శాతం రిజర్వేషన్
- 35 ఏళ్ల కలను 35 రోజుల్లోనే నెరవేర్చాం
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు



తిరుపతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు క్రీడాకారులకు జీవిత భద్రతను కల్పిస్తూ ప్రభుత్వ కొలువుల్లో రాత పరీక్ష లేకుండా సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకు ని బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొ న్నారు. తిరుపతి శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శనివారం వార్షిక ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. 400 మంది క్రీడాకారులకు ఆయన చేతులమీదుగా క్రీడాసామగ్రిని అందజేశారు. గతంలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు భవిష్యత్‌పై అభద్రతాభావం ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి ఇకపై ఏ నోటిఫికేషన్ విడుదలైనా రాత పరీక్ష లేకుండా క్రీడాకారులు సాధించిన మెడల్స్, వారి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగావకాశాలు కల్పిం చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. 35 ఏళ్ల క్రితం పలువురు క్రీడాకారులు రాతపరీక్ష లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని ఎన్టీఆర్ దృష్టికి తీసు కొచ్చారని గుర్తు చేశారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి 35 ఏళ్ల క్రీడాకారుల కలను 35 రోజుల్లోనే సాకారం చేశామన్నారు. రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచే క్రీడాకారుడికి గౌరవం ఇవ్వా లనే ఉద్దేశంతో స్పోర్ట్స్ కోటా కింద మూడు శాతం హారిజంటల్ రిజర్వేషన్ విధానాన్ని తీసు కొచ్చామ న్నారు. స్పోర్ట్స్ కోటా కింద 3 శాతం హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రా త్మక నిర్ణయమన్నారు. దీని కారణంగా ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీలో రాష్ట్ర వ్యాప్తంగా 421 మంది క్రీడాకారులకు ఉద్యోగ భద్రత లభిస్తుందని వివరించారు. దేశ గౌరవాన్ని, రాష్ట్ర గౌరవాన్ని పెంపొందించే క్రీడాకారులకు సముచి తస్థానం కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావిస్తూ సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. క్రీడాకారులకు రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ క్రీడావసతులు కల్పించేందుకు క్రీడా ప్రాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడలపై ఆసక్తి ఉన్నవారి కోసం క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నా మన్నారు. సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు జిల్లా ల డీఎస్ డీవోలు సయ్యద్ సాహెబ్, బాలాజీ, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్, శాప్ కోచ్‌లు, డీఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులపై మీకు చిత్తశుద్ధి లేదు..

## జగన్‌కు మంత్రి నాదెండ్ల కౌంటర్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర రైతాంగంపై మీకు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదని జగన్‌కు మంత్రి నాదెండ్ల మనోహర్ ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం లో రైతులకు చెల్లించాల్సిన రూ.1,674 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా చెల్లించింది. ఈ ఖరీఫ్ సీజన్‌లో 5.65 లక్షల మంది రైతుల నుంచి 35.94 లక్షల మెట్రి క్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోనే రూ.8,277.59 కోట్లు వారి ఖాతా ల్లో జమ చేశాం. ఈ రబీ సీజన్‌లో 1,16,627 మంది రైతుల నుంచి 12.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రూ.2,722.81 కోట్లు జమ చేశాం. రైతుల కష్టానికి సత్వరమే ఆర్థిక మద్దతు అందించాం. మా ఎన్డీయే కూటమి రైతుల మద్దతు, ఉన్నతికి పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# క్వాంటమ్ వ్యాలీ దేశానికే గర్వకారణం

- ఆసియాలో తొలిగా చంద్రబాబు శ్రీకారం
- ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటు
- ఏడు నెలల్లో అమరావతిలో మరో హైటెక్ సిటీ
- అమరావతి పునఃనిర్మాణానికి శుభసూచికం
- అత్యంత శక్తివంతంగా క్వాంటమ్ కంప్యూటర్స్
- 17 రాష్ట్రాల్లో కేంద్రాల ద్వారా ప్రజలకు యాక్సెస్
- క్వాంటమ్ టెక్నాలజీలో ఆదర్శంగా నిలవనున్న భారత్
- బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్



మంగళగిరి (చైతన్యరథం): అమరావతిని మరో హైటెక్ సిటీగా మార్చేందుకు ఐబీఎం, టీసీఎస్‌తో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవ డం ప్రజారాజధాని పునర్నిర్మాణానికి శుభసూచికమని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. 2026 జనవరి 1 నుంచి యావత్ ప్రపంచం చూపు అమరావతి వైపే ఉంటుందని జోస్యం చెప్పారు. అమరావతి పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టిన రోజే మరో అద్భుత కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ లాంటి సిటీ అమరావతికి రానుంది. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర పునర్నిర్మాణ దినం రోజునే ఒప్పందం చేసుకోవడం శుభసూచకమన్నారు. ఈ క్వాం టమ్ వ్యాలీ అత్యంత అధునాతనమైనదని.. దీంతో అమరావతి దినదిన ప్రవర్ధన మానమై వెలుగొందనుందని తెలిపారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ కంటే ఈ క్వాంటమ్ వ్యాలీ గొప్పగా ఉండబోతుందని.. క్వాంటమ్ కంప్యూటింగ్ అత్యంత వేగం గా పనిచేస్తుందని చెప్పారు. ఇప్పటికే గూగుల్ ఏఐ, నాసా లాంటి ప్రఖ్యాత కంపెనీల్లో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు.

**అమరావతి ద్వారా ఆసియాకు క్వాంటమ్ టెక్నాలజీ**

ప్రపంచవ్యాప్తంగా క్వాంటమ్ టెక్నాల జీ హబ్‌లు ఏడు మాత్రమే ఉన్నాయి. ఆసి యా ఖండంలో ఇంతవరకు క్వాంటమ్ టెక్నాలజీపై పరిశోధనే చేయలేదు. అలాంటిది భారతదేశంలోనే మొట్టమొదటిసారి అమరావతి ద్వారా ఆసియాకు క్వాంటమ్ టెక్నాల జీని చంద్రబాబు పరిచయం చేయనున్నారు. ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో రాని ఈ అవకాశం అమరావతికి రావడం విజనరీ నేత చంద్రబాబు ఘనతగా పేర్కొన్నారు. ఏ ముఖ్యమంత్రి కూడా క్వాంటమ్ కంపెనీ గురించి మాట్లాడలేదు. అలాంటిది మన రాష్ట్రానికి వస్తోందంటే అది చంద్రబాబు గొప్పదనం. వివిధ కంపెనీలతో ఈ కంపెనీ ని అనుసంధానం చేశారు. ఎల్‌అండ్‌టీ కంపెనీ క్వాంటమ్ వ్యాలీ నిర్మాణ పనులను చూసుకోనుంది. టీసీఎస్ కంపెనీ ఐబీఎం ఈ క్వాంటమ్ కంపెనీని ఈ మూడు కంపెనీలు కలిసి క్వాంటమ్ వ్యాలీని ఆవిష్కరించబోతున్నాయి. రాష్ట్రానికే కాకుండా దేశానికే ఈ కంపెనీ ద్వారా విదేశీ పెట్టుబడుల వరద రానుంది. నాడు ఐటీ రంగాన్ని విస్తృత పరిచాం. నేడు కొత్త టెక్నాలజీ అయిన క్వాంటమ్ కంప్యూటింగ్‌ని మొట్టమొ దటిసారిగా అమరావతిలో ప్రవేశపెడుతున్నాం. దీన్ని అందరూ సంతోషంగా ఆహ్వా నించాలి. దీంతో రాష్ట్రమే కాదు..దేశం కూడా గణనీయమైన పేరు తెచ్చుకుంటుంది. రానున్న 25 సంవత్సరాల్లో రాష్ట్రం ఒక డైమెండ్‌లా వెలగబోతోందని వ్యాఖ్యా నించారు.

**యావత్ ప్రపంచం దృష్టి అమరావతిపైనే..**

ఈ క్వాంటమ్ వ్యాలీ 2026 జనవరి 1కి పూర్తయ్యాక యావత్ ప్రపంచం దృష్టి అమరావతిపై పడనుంది. ఇప్పటికే ప్రాజెక్టు పనులకు ముందడుగు పడింది. టీసీఎస్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ను కూడా తెలియజేసింది. ఈ ఒప్పందాలు కాగితాలకే పరిమి తం కాకుండా కార్యరూపం దాల్చాయి. 156 క్యుబిట్ ప్రాసెసర్‌తో కూడిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్ దేశంలోనే అత్యంత శక్తివంతమైన క్వాంటమ్ కంపెనీగా నెలకొని ఉంది. మామూలు కంప్యూటర్లు బైనరీ సిస్టమ్‌తో పనిచేస్తాయి. క్వాంటమ్ వ్యాలీ కంప్యూటర్లు క్యూబిక్ సిస్టమ్స్‌తో పనిచేస్తాయి. 17 రాష్ట్రాల్లోని 43 పరిశోధనా కేం ద్రాల ద్వారా ఈ కంపెనీని అనుసంధానం చేస్తారు. దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా సమానం గా అభివృద్ధి చేయాలని చంద్రబాబు సూచించారు. వీటికి ఉపయోగపడే ఎకో సిస్టమ్, వైజాగ్, అమరావతిలో పెడతారు. 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్వాంటమ్ వ్యాలీని ప్రారంభిస్తున్నారు. అవసరాన్ని బట్టి దీని పరిధిని పెంచుకోవచ్చు. దీంతో చాలా కంపె నీలు ఇక్కడికి రానున్నాయి. హైటెక్ సిటీ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని మార్చిన విధంగా ఈ క్వాంటమ్ వ్యాలీ కూడా మన రాష్ట్ర ప్రగతిని మార్చనుంది. అమరావతి అనేది ఒక పంచకల్యాణి. అశ్వమేథం మొదలైంది..దిష్టి కళ్లతో చూసేవారందరూ కుళ్లుకుని చావాలి. ఇక పరుగే పరుగు. దీన్నెవరూ ఆపలేరు. ఈ కంపెనీని అడ్డు కోవ డం జగన్ తరం కూడా కాదని హితవుపలికారు.

# రోజా, ఆమె భర్త స్థలాన్ని కబ్జా చేశారు

***తమను స్టేషన్‌లో పెట్టించి నిర్బంధించారు - ప్రజావినతుల్లో బాధితుల ఫిర్యాదు***



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో వినతులు వెల్లువెత్తాయి. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను బయోడైవర్శిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ స్వీకరించి పరిష్కారానికి కృషి చేశారు. మాజీ మంత్రి రోజా, ఆమె భర్త సెల్వమణి, నగరి మున్సిపల్ చైర్మన్, మీనాకుమార్ అనే వ్యక్తులు తమ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ రేకులషెడ్ నిర్మించారని చిత్తూరు జిల్లా విజయపురం మండలం కలింబాక గ్రామానికి చెందిన ఇల్లత్తు గుణశేఖ రరెడ్డి ఫిర్యాదు చేశారు. తమ కుటుంబం అడ్డుపడగా నాడు పోలీసులను మధ్యపెట్టి స్టేషన్‌లో నిర్బంధించారని వివరించారు. దీనిపై ఆర్డీవోకు, తహసీల్దార్‌కు అనేక సార్లు విన్నవించు కున్నా పట్టించుకోలేదని.. తమ స్థలాన్ని కబ్జా నుంచి విడిపించి హద్దులు ఏర్పాటు చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తమ బిల్డింగ్‌ను బీసీ హాస్టల్‌కు అద్దెకు ఇవ్వగా..ఊరిలో లేని సమయంలో ఆ బిల్డింగ్‌ను దానిని కొన్నామని చెబుతూ భాస్కర్‌రెడ్డి, ఎద్దుల శేఖర్‌రెడ్డి, రాజశేఖర్ అనే వ్యక్తులు అక్రమంగా కూల్చారని అన్నమయ్య జిల్లా మొలకలచెరువు గ్రామానికి చెందిన డి.రమణమ్మ ఫిర్యాదు చేశారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తమ భూమికి అన్ని డాక్యుమెంట్లు ఉన్నా భూమిని 22ఏలో పెట్టి ఇబ్బంది పెడు తున్నారని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం నడికుడి గ్రామానికి చెందిన కొప్పుల నరసింహారావు విన్నవించారు. అధికారుల చుట్టూ ఆరునెలలుగా తిరుగుతున్నా పట్టించు కోవడం లేదని..సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశాడు.

తనను మోసం చేసిన ఆదిత్య రియల్ ఎస్టేట్ సంస్థపై చర్యలు తీసుకుని తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించి సాయం చేయాలని కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన దేవరావు వినతిపత్రం ఇచ్చాడు.

గత టీడీపీ ప్రభుత్వంలో తమ గ్రామంలో చేసిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని ఇప్పించి ఆదుకోవాలని ప్రకా శం జిల్లా పెద్దారవీడు మండలం తోకపల్లి బీసీ కాలనీకి చెందిన ఎం.తిరుమలయ్య యాదవ్ అభ్యర్థించాడు.

తాము తన అల్లుడి తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా గుంటూరు జిల్లా తాళ్లూరు వెళ్లేందుకు హనుమాన్ జంక్షన్‌లో బస్సు ఎక్కగా తమ వద్ద ఉన్న బ్యాగ్ నుంచి దొంగలు బంగారాన్ని కొట్టేశారని ఏలూరు జిల్లా పెదపాడు మండలం ఏపూరు గ్రామానికి చెందిన నిమ్మగడ్డ జయప్రద తెలిపారు. వారిని పట్టుకుని తమ సొమ్మును తమకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

తనకు పూర్వం నుంచి వస్తున్న భూమిని వైసీపీకి చెందిన వ్యక్తులు కబ్జా చేశారని దీనిపై తహసీల్దారు వద్దకు వెళ్లినా పట్టించుకోలేదని చిత్తూరు జిల్లా సదుం మండలం బూరగమంద గ్రామానికి చెందిన జి.కృష్ణమూర్తి వినతిపత్రం ఇచ్చారు. దయచేసి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.





# కూటమి ప్రభుత్వంలో రైతులకు మహర్దశ

***పాలకొల్లులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో మంత్రి నిమ్మల***



పాలకొల్లు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలు తీరుస్తూ వారికి భరోసా ఇస్తుందని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మన రైతు మన రామానాయుడు కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గంలో అరటి కట్ల, కొమ్ముచి క్కాల గ్రామాల్లో రూ.కోటి ఎనిమిది లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకు స్థాపన చేశారు. రూ.23.70 లక్షలతో కొమ్ము చిక్కాల గ్రామంలో కర్ణాల పుంత దగ్గరలో రాపాక ఛానల్‌పై గ్రావెల్ రహదారుల పనులు, రూ.27.70 లక్షలతో గ్రామ పంచాయతీ దగ్గరలో రాపాక ఛానల్‌పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, రూ.15 లక్షలతో అరట్లకట్ట గ్రామంలో అరట్ల కట్ట బ్రాంచ్ ఛానల్‌పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, రూ.41.50 లక్షలతో రాపాక చానల్‌పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా ఆయా గ్రామాల్లో మంత్రి రామానాయుడుకు పెద్ద సంఖ్యలో రైతులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రైతుల కష్టం కన్నీళ్లు తెలిసిన వాడిగా నిరంతరం రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తు న్నానని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో తన నియోజకవర్గ పరిధిలో కొమ్ముచిక్కాల నుంచి తిల్లపూడిపాలెం శివారు వరకు రాపాక ఛానల్ వెంబడి నాలుగైదు సార్లు పాద యాత్ర చేయగా గట్టు వెంబ డి వెళ్లే పరిస్థితి లేక సమీప కొబ్బరి తోటలు, పుంతలు, రైల్వే ట్రాకుల గుండా వెళ్లాల్సి వస్తుందని రైతులు సమస్యను తన దృష్టికి తీసుకువ చ్చారన్నారు. రైతులు నడవడానికి కాకుండా పండిన ధాన్యాన్ని తెచ్చుకునే పరిస్థితులు లేవని చెప్పారు. గత టీడీపీ ప్రభు త్వంలో కాలువల వెం బడి రహదారుల నిర్మాణం చేపట్టామని, మళ్లీ కూటమి ప్రభుత్వం లో నేడు పెద్దఎత్తున చేపడుతున్నామని తెలిపారు. ఇక తమకు ఎటువంటి కష్టాలు ఉండవని రైతులే సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రైతులను, వ్యవసాయాన్ని, ఇరిగేషన్‌ను పట్టించుకోలేదన్నారు. నేడు ఆయకట్టు చివరి వరకు నీరు అందిందని, ఎకరానికి 60 నుంచి 65 బస్తాల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. ధాన్యం అమ్మిన రెండు మూడురోజుల్లో బ్యాంకు ఖాతాలో సొమ్ములు జమవుతున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రపంచస్థాయి రాజధాని ఏర్పాటుతో విద్య ఉద్యోగావకాశాలు కలగబోతున్నాయన్నారు. రాజధానిలో సంపద సృష్టితో రాష్ట్రంలోని 175 నియోజక వర్గా ల్లోనూ అభివృద్ధి, సంక్షేమానికి కొదవ ఉండదన్నారు. రైతు సంక్షేమంగా పనిచేసే కూట మి ప్రభుత్వానికి రైతాంగం అండగా నిలవాలని కోరారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలకు పాత్రికేయులే మూలం

**●పత్రికా స్వేచ్ఛా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడి ప్రత్యేక శుభాకాంక్షలు**



శ్రీకాకుళం (చైతన్యరథం): 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం' సందర్భంగా పాత్రికేయ సోదర, సోదరీమణులందరికీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాభినందనలు తెలియజేశారు. "పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికొక మూలస్తంభం. సత్యాన్ని వెలికి తీసే క్రమంలో, కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ పాత్రికేయులు చూపే నిబద్ధత, ధైర్యం అనే మంచి గుణాల కారణంగా వారి నైజం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. సమాజ నిర్మాణం, ప్రగతిలో వారి సేవలు అమూల్యం" అని పేర్కొన్నారు.

## మోదీ పర్యటన విజయవంతంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి కొండపల్లి



అమరావతి: ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేసిన ప్రజలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. అమరావతి పునర్నిర్మాణానికి నాంది పలకడం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర విభజనతో రాజధాని విషయంలో వెనకబడి ఉన్నామని చెప్పారు. గత వైకాపా పాలకులు రాజధానిని నిర్వీర్యం చేశారని విమర్శించారు. అమరావతి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని.. రాజధానితో పాటు ప్రతి జిల్లా అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని వివరించారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలా చూస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 11 ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించినట్లు చెప్పారు. మరో 39 పార్కుల ఏర్పాటుకు నిధులు సిద్ధం చేసినట్లు తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే కూటమి లక్ష్యమన్నారు.

## కొట్టక్కిలో ఎంఎస్ఎంఈ పార్కు



బొబ్బిలి (చైతన్యరథం): మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రోద్బలంతో రామభద్రపురం మండలంలోని కొట్టక్కి గ్రామంలో వంద ఎకరాల స్థలంలో ఎంఎస్ఎంఈ పార్కును మంజూరు చేయనున్నట్లు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన వెల్లడించారు. ఈ మేరకు బొబ్బిలి కోటలో ఆయన ఏపీ ఐఐసీ జనరల్ మేనేజర్ మత్స్య మురళీమోహన్‌తో దీనిపై చర్చించారు. విజయనగరం జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో సుమారు 275 ఎకరాల్లో ఈ ఎంఎస్ఎంఈ పార్కులను నిర్మించనున్నట్లు ఆయన చెప్పారు.

## ఆదివాసీ రక్షణ జీవో నెంబర్ 275, 3, ఇచ్చింది టీడీపీనే

**● జీవో నెంబర్ 3పై వైసీపీ నాయకులు రాజీనామా చేసే దమ్ముందా?... సవాల్ చేసిన కిడారి శ్రావణ్ కుమార్**



పాడేరు (చైతన్యరథం): జీవో నెంబర్ 3 విషయంలో వైసీపీ నాయకులు గిరిజనులను మభ్యపెడుతున్నారని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మండిపడ్డారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2020లో జగన్ ప్రభుత్వం వైఫల్యం కారణంగా జీఓ నెంబర్ 3 రద్దు అయింది. జీఓ నెంబర్ 3 కోసం మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదని పేర్కొన్నారు. గిరిజనులకు లబ్ధి చేకూర్చే జీవో నెంబర్ 3ని రద్దు చేస్తుంటే వైసీపీ నాయకులు ఎంచేశారు అని ప్రశ్నించారు. జీవో నెంబర్ 275, జీవో నెంబర్ 3 తీసుకువచ్చి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేసింది టీడీపీ ప్రభుత్వమేనని అన్నారు. జీఓ నెంబర్ 3పై వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లి ఎందుకు మాట్లాడడం లేదు. ఎమ్మెల్యే లకు ఎంపీకు చిత్తశుద్ధి ఉంటే పదవులకు రాజీనామా చేసి పోరాటం చేయాలని హితవు పలికారు. గత ఐదు సంవత్సరాలలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేకపోయారు. నాయకులు మంచి కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలి బురదజల్లే కార్యక్రమాలు కోసం కాదు అని ఎద్దేవా చేశారు. గిరిజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వైసీపీ నాయకులను నమ్మి గిరిజనులు మోసపోవద్దు అని తెలిపారు.

## దీపం - 2 పథకానికి రూ.465 కోట్ల నిధుల విడుదల

**● ఉచిత గ్యాస్ డబ్బులు... రాలేదా? 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ ఫిర్యాదు చేయండి**



ఏపీలో మహిళలకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది.. దీపం-2 పథకం కింద బీపీఎల్‌కు రెండో ఉచిత సిలిండర్‌కు సంబంధించిన డబ్బుల్ని విడుదల చేసింది. ఈ మేరకు రూ.465 కోట్ల నిధుల విడుదలకు ప్రభుత్వం పరిపాలన అనుమతులిచ్చింది.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వీరు రెండో సిలిండర్‌ను 2025 ఏప్రిల్ నుంచి జులై మధ్య తీసుకోవాలని అధికారులు తెలిపారు. బీసీ-ఏ, బీసీ-బీ, బీసీ-డీ, బీసీ-ఈ కార్పొరేషన్ల వారీగా ఈ నిధులు మంజూరు చేసింది ప్రభుత్వం. అలాగే మైనారిటీలకు దీపం-2 పథకం కింద రెండో ఉచిత సిలిండర్ అందించేందుకు రూ.53.96 కోట్ల విడుదలకు ప్రభుత్వం పరిపాలన అనుమతులిచ్చింది.. దీనికి సంబంధించి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు రాష్ట్రంలో టిడ్కో ఇళ్ల నిర్మాణాలను వేగిరం చేసేందుకు కూటమి ప్రభుత్వం రూ.388 కోట్లను విడుదల చేసింది.. ఈ మేరకు పరిపాలన అనుమతులిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం దీపం 2.0 పథకాన్ని అమలు చేస్తోంది.. ఈ పథకంలో ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తారు. నాలుగు నెలలకు ఒకటి చొప్పున పంపిణీ చేస్తారు. డిసెంబర్ నుంచి మార్చి వరకు మొదటి విడత సిలిండర్ల పంపిణీ అయిపోయింది. ఇప్పుడు రెండో విడత పంపిణీ మొదలుపెట్టారు. ఈ మేరకు రెండో విడత సిలిండర్ల కోసం ఈ నెల 1 నుంచి నమోదు ప్రక్రియ మొదలైంది. రెండో విడత సిలిండర్ల కోసం చాలా మంది బుకింగ్ చేసుకుంటున్నారు. బుకింగ్ చేసుకున్న రెండు రోజుల్లో గ్యాస్ సిలిండర్ ఇంటికి వస్తుంది. వినియోగదారులు డబ్బులు చెల్లించాలి. ఆ తర్వాత 48 గంటల్లో డబ్బులు అర్హుల ఖాతాల్లో జమ అవుతాయి. ఒకవేళ ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చు.

పౌర సరఫరాల అధికారులు, గ్యాస్ ఏజెన్సీలు వెంటనే పరిష్కరిస్తారు. దీపం-2 పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందాలంటే ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయాలి. లేకపోతే రాయితీ డబ్బులు జమ కావు. 48 గంటల్లో రాయితీ నగదు జమకాకపోతే 1967 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. బ్యాంకు ఖాతాకు ఎన్‌పీసీఐ మ్యాపింగ్ కూడా తప్పనిసరిగా ఉండాలి. ఈ ప్రక్రియలో ఏమైనా సమస్యలు వస్తే వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చు. పౌరసరఫరాల శాఖ, గ్యాస్ ఏజెన్సీలు వెంటనే స్పందించి పరిష్కరిస్తాయి. గ్యాస్ రాయితీ డబ్బులు జమ కాకపోతే ఫిర్యాదు చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. 'దీపం-2లో రెండో విడత ఉచిత గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఈనెల 1 నుంచి ప్రారంభమైంది. లబ్ధిదారులు అందరూ గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకోవాలి. 48 గంటల్లో రాయితీ నగదు ఖాతాల్లో జమవుతుంది. సమస్యలుంటే 1967 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం' అంటున్నారు అధికారులు.

## తెలుగురాష్ట్రాలకు రెండు వందేభారత్ స్లీపర్స్ సర్వీసులు



అమరావతి (చైతన్యరథం): అధునాతన టెక్నాలజీతో భారత రైల్వేశాఖ రూపురేఖలనే మార్చింది వందేభారత్ రైలు. పూర్తి స్వదేశీ టెక్నాలజీతో తయారైన ఈ రైలు భారత రైల్వే వ్యవస్థలో కొత్త అధ్యాయాన్ని తీసుకొచ్చింది. ఇప్పటికే పగటి వేళల్లో తెలుగురాష్ట్రాల్లో పరుగులు పెడుతున్న ఈ వందేభారత్ రైలు..ఇక రాత్రివేళల్లో కూడా అందుబాటులోకి రానుంది. ఈ మేరకు తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ స్లీపర్ ట్రైన్స్ రాబోతున్నట్లు తెలుస్తోంది. సరి కొత్త స్వదేశీ టెక్నాలజీతో రూపు దిద్దుకుంటున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు తెలుగు రాష్ట్రాల్లో పట్టాలెక్కేందుకు సిద్ధమయ్యాయి. అయితే తొలి విడతలోనే వీటిని తెలుగు రాష్ట్రాలకు కేటాయించేందుకు కేంద్రం ఆమోదం తెలిపినట్టు తెలుస్తోంది. తాజాగా రైలు కోటా డివిజన్‌లో సక్సెస్ ఫుల్‌గా ట్రయల్ రన్ పూర్తి చేసుకున్న వందేభారత్ స్లీపర్ ట్రైన్స్ త్వరలోనే పట్టాలెక్కనున్నాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 136 మార్గాల్లో ఈ వందేభారత్ రైళ్ల అందుబాటులో ఉన్నాయి. కాగా తెలుగు రాష్ట్రాలతో సహా పలు రాష్ట్రాల్లో ఈ రైళ్లకు డిమాండ్ పెరగడంతో.. వందేభారత్ స్లీపర్లను కూడా తీసుకురావాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తొలి విడతగా 9 వందేభారత్ స్లీపర్ ట్రైన్ సర్వీసులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధంచేసుకోంది. ఈ రైళ్ల పూర్తి స్వదేశీ టెక్నాలజీతో తయారవుతున్నట్టు తెలుస్తోంది. ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి ప్రయాణ అనుభవాన్ని ఇచ్చే రీతిలో రైల్వేశాఖ వీటిని తయారు చేసింది. ప్రయాణికుల రాత్రి ప్రయాణాలకు వీలుగా ఉండేలా రైల్వే శాఖ ఈ రైళ్లను రూపొందించింది. ఈ రైళ్ల 16 కోచ్ లతో మొత్తం 1,128 బెర్తులు ప్రయాణీకులకు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లలో ఏసీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. అయితే దేశవ్యాప్తంగా మొత్తం 24 వందేభారత్ స్లీపర్ ట్రైన్స్‌ను రైల్వేశాఖ అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే తెలుగు రాష్ట్రాలకు రెండు కేటాయించేలా నిర్ణయించినట్లు సమాచారం. తొలి వందేభారత్ స్లీపర్ ట్రైన్‌ను విజయవాడ నుంచి అయోధ్య / వారణాసి వరకు కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ రైలు విజయవాడ నుండి వరంగల్ మీదుగా ప్రయాణించి అయోధ్య, వారణాసి వరకు వెళ్లనుంది. ఇక మరో రైలు సికింద్రాబాద్ నుండి తిరుపతికి నడిచేలా ప్రతిపాదనలు ఉన్నట్టు తెలుస్తోంది.

## పాల ప్యాకెట్ కోసం వెళ్తూ... విద్యుత్ షాక్‌కు గురైన మహిళ

విశాఖ (చైతన్యరథం): మురళీనగర్‌లో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ షాక్‌తో పద్మావతి అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రాణాలు కోల్పోయారు. పాల ప్యాకెట్ కోసం.. పై అంతస్తు నుంచి కిందకు డబ్బా వేశారు. ఓ వైరు సాయంతో కింద ఉన్న డబ్బాను లాగే ప్రయత్నం చేశారు పద్మావతి. ప్రమాదవశాత్తు వైరు కరెంటు తీగలకు తాకడంతో ఆమె విద్యుత్ షాక్‌కు గురయ్యారు. అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించేసరికి అప్పటికే ప్రాణాలకు కోల్పోయినట్టు వైద్యులు ధృవీకరించారు. తొలుత ఏం జరిగిందోనని ఆందోళన చెందిన ఆ కుటుంబం, పోలీసులు.. సీసీ కెమెరాలు వెరిఫై చేశాక అసలు విషయం తెలిసింది. దీంతో ఈ ఘటను సంబంధించి కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో వర్క్ ఫ్రం హోం చేస్తున్న వెంకట పద్మావతికి నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. అనుకోని దుర్ఘటనతో ఆ కుటుంబం విషాదంలోకి వెళ్ళింది. విశాఖ మురళీనగర్‌లోని అయ్యప్పనగర్‌లో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. అయ్యప్పనగర్‌లో నివాసముంటున్న వెంకట పద్మావతి.. సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తున్నారు. ప్రస్తుతం ఇంటి వద్ద నుంచే విధులు నిర్వహిస్తున్నారు. భర్త అజయ్ కాంట్రాక్ట్ పనులు చేస్తుంటారు. నాలుగేళ్ల క్రితం వీరికి వివాహమైంది. ఇల్లు రెండో అంతస్తులో ఉంది. దీంతో.. కింద నుంచి పాలు, ఇతర సామగ్రిని తీసుకునేందుకు ఇంటి ముందు వైరుకు ఓ డబ్బాను కట్టి ఏర్పాటు చేసుకున్నారు. అయితే రోజులాగే పాల ప్యాకెట్ అందుకునే క్రమంలో పద్మావతి ప్రాణాలు కోల్పోయింది. ఈదురుగాలులకు ఆ వైరు కరెంటు తీగలకు తాకింది. దీన్ని గమనించని పద్మావతి రోజులాగే ఉదయం పాల ప్యాకెట్ల కోసం డబ్బాకు ఉన్న తీగను లాగేందుకు పట్టుకున్నారు. ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయారు. ఆసుపత్రికి తరలించే లోగానే ఆమె ప్రాణాల కోల్పోయినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి కంచరపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# రివర్ ఫ్రంట్‌తో గోదావరిగట్టు రూపురేఖలు మారనున్నాయి

●ఈ నెల 7 న రివర్ ఫ్రంట్ పనులకు శంకుస్థాపన

●పదినెలల్లో నగరంలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు చేశాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగర ప్రజల 15 ఏళ్ళ కల నెరవేర్చేందుకు రూ.8 కోట్లతో రివర్ ఫ్రంట్ పనులకు ఈ నెల 7వ తేదీన శంకుస్థాపన చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రివర్ ఫ్రంట్‌తో గోదావరిగట్టు రూపురేఖలు మారనున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. 9వ వార్డు పరిధిలోని వెంకటేశ్వర నగర్ లో రూ. 90 లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు శనివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజమండ్రిని టూరిజం హబ్ గా తీర్చిదిద్దే క్రమంలో రివర్ ఫ్రంట్ పనులకు శ్రీకారం చుట్టామని అప్పర్ ప్రొమినేట్ ముందుగా చేస్తున్నామని, లోయర్ ప్రొమినేట్ పనులకు ఇరిగేషన్ వారి నుంచి అనుమతి రావలసి ఉందని వచ్చాక ఆ పని కూడా రూ14 కోట్లతో చేస్తారని దీంతో మొత్తం రూ. 22 కోట్లతో రివర్ ఫ్రంట్ పూర్తవుతుందని ఆయన చెప్పారు. నెక్స్ట్ లెవెల్ కు వెళ్ళడమంటే ఇది అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. వైసీపీ హయాంలో వెంకటేశ్వర నగర్ రోడ్డుకు నిధులు మంజూరైనా అక్కడ తమ ఓటర్లు లేరనే తప్పుడు భావనతో కక్షపూరితంగా సంవత్సరాల తరబడి ఈ రోడ్డు వేయలేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. ఓటర్లు ఎప్పుడూ ఒకేవైపు ఉండరని, పనులు చేసి వారిని తమవైపు ఆకర్షించుకోవాలని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతోందని, కాని వైసీపీ ఐదేళ్ళ పాలనలో పరిమితంగా కొన్ని ప్రాంతాల్లోనే పనులు జరిగాయని విమర్శించారు. ఆ పార్టీ నాయకులు అవసరమైన చోట్ల అభివృద్ధి పనులు చేపట్టకుండా అనవసరమైన చోట డివైడర్ లు, ఫుట్ పాత్ లు నిర్మించి వాటికి బిల్లులు, టైల్స్ అతికించి అవినీతికి పాల్పడ్డారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆరోపించారు. దేవీచౌక్, పుష్కర ఘాట్ వద్ద వేసిన రాళ్ళు తన్నుకుని ప్రజలు పడిపోతున్నారని అసలు ఈ రెండు ప్రాంతాల్లో ఈ రాళ్ళు ఎందుకు వేశారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. విమానంలో ప్రయాణం చేసేటప్పుడు టర్బన్ లైన్ జోన్ వస్తోందని, ప్రయాణికులు సీటు బెల్టు పెట్టుకోవాలని పైలట్ అనౌన్స్ చేస్తాడని, ఆ టర్బన్ లైన్ జోన్ రాగానే విమానం ఊగిపోతుంటుందని ఆయన చెబుతూ అలాగే దేవీ చౌక్, పుష్కర ఘాట్ వచ్చేసరికి టర్బన్ జోనచ మాదిరి వాహనాలు దడదడలాడి పోతుంటాయని అన్నారు. నగర కమిషనర్ వచ్చినప్పటి నుంచి దేవీచౌక్, పుష్కర ఘాట్ వద్ద రోడ్డు వేద్దామని చెబుతున్నారని, అయితే ఈ రాళ్ళు ఎందుకు వేశారనేదానిపై విజిలెన్స్ విచారణ జరిపిస్తున్నామని వైసీపీ వారి అవినీతి తేలాక సీసీ రోడ్డు వేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పది నెలల్లో నగరంలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఆయన చెప్పారు. మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైన ప్రతిచోటా కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తుందని, గాదాలమ్మ నగర్, లోలుగు నగర్ లో 10వ వార్డులో రెండు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. అవసరమైన చోట పనులు చేస్తున్నామని, వైసీపీ పాలనలో అనవసరమైన చోట కోట్లు ఖర్చు చేశారని, కంబాల పార్కులో నిధులన్నీ కుమ్మరించారని, ఇప్పుడు తాము నగరంలోని 21 పార్కులను సుందరీకరణ చేసేందుకు రూ. 10 కోట్లు కేటాయించామని ఆయన చెప్పారు. 7 పార్కులను ముందు చేస్తున్నామని ఆయన చెప్పారు. అవసరమైన ప్రతి చోటా అభివృద్ధి పనులు చేస్తామని, వైసీపీ పాలనకు, కూటమి పాలనకు ప్రజలు తేడా తెలుసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. పుష్కరాలకు రూ. 2 వేల కోట్లు అంచనాలు పంపించామని రానున్న రోజుల్లో రాజమండ్రి నగరాన్ని నెక్స్ట్ లెవెల్ కు తీసుకు వెళతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని సభకు వెళ్తున్న వారికి చింతమనేని ఆత్మీయ ఆతిథ్యం



దెందులూరు (చైతన్యరథం): అమరావతిలో ప్రధానిసభకు తరలివెళుతున్న కూటమి శ్రేణులు, ప్రజలకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శుక్రవారం ఆత్మీయ ఆతిథ్యాన్ని అందజేశారు. బాపులపాడు మండలం ఎస్.ఎన్.పాలెం వద్ద జాతీయ రహదారిపై నియోజకవర్గం నుంచి బస్సుల్లో పెద్దఎత్తున తరలివస్తున్న ప్రజలకు అభినందనలు తెలిపారు. వారికి భోజన ఏర్పాట్లు చేశారు. గన్నవరం ఎస్.ఎం. కన్వెన్షన్‌లో సుమారు 5వేల మందికి పైగా విందు భోజనం పెట్టించారు. మటన్ ధమ్‌బిర్యానీ, కట్టా, పెరుగుపచ్చడి, కిళ్లీ, కూల్‌డ్రింక్, మినరల్ వాటర్ బాటిల్ అందిస్తూ స్వయంగా వడ్డించారు. నాన్‌వెజ్ తినని వారికి ప్రత్యేకంగా పప్పు, సాంబారు, వంకాయబఠానీ కూరలతో, మామిడికాయ పచ్చడితో భోజనాలు పెట్టి, కూల్‌డ్రింక్ అందజేశారు.

# ఈనెల 7న గుంటూరు పర్యటనకు సీఎం చంద్రబాబు



గుంటూరులో ప్రతిష్ఠాత్మకమైన శంకర్ విలాస్ వంతెన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మే 7వ తేదీన శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే ప్రదేశాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన కార్యక్రమ సమయంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండేలా అనువైన ప్రదేశాలను పరిశీలించారు. పరిశీలించిన ప్రదేశాలను జిల్లా ఉన్నతాధికారులకు తెలిపి శంకుస్థాపన ప్రదేశంపై నిర్ణయం తీసుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. విస్తరణ పనులను పరిశీలించారు. వంతెన నిర్మాణ ప్రభావిత భవనాల్లో అంగీకారం తెలిపిన భవనాలను తొలగించడం, ఆక్రమణలను లేకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

**11.5 మీటర్ల ఎత్తులో:**

పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందుల్ని తీర్చటంతో పాటు రైల్వే అవసరాలకు తగ్గట్లుగా గుంటూరులోని శంకర్ విలాస్ వద్ద పాత ఫ్లై ఓవర్ స్థానంలో కొత్తది నిర్మించనున్నారు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 98 కోట్ల నిధులు మంజూరు చేసింది. గతంలో 8 మీటర్లు ఎత్తులో ఉన్న ఫ్లైవర్‌ను ఇప్పుడు పదకొండున్నర మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నారు. అంబేద్కర్ కూడలి నుంచి హిందూ కళాశాల కూడలి వరకూ ఒకటిన్నర కిలోమీటర్ల మేర ఫ్లైవర్ నిర్మించనున్నట్లు తొలుత ప్రకటించారు. తర్వాత కేంద్రం ఇచ్చిన నిధుల ప్రకారం ఆ స్థాయిలో నిర్మించలేమని తేల్చారు.

# కూటమి ప్రభుత్వంలో రైతులకు మహర్దశ : మంత్రి రామానాయుడు

● కోటి ఎనిమిది లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పాలకొల్లు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంతో పాటు పాలకొల్లు నియోజకవర్గంలోనూ రైతులకు మహర్దశ వంటిదని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మన రైతు మన రామానాయుడు కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గంలో అరటి కట్ట, కొమ్ముచిక్కాల గ్రామాల్లో కోటి ఎనిమిది లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. 23.70 లక్షలతో కొమ్ము చిక్కాల గ్రామంలో కర్లాల పుంత దగ్గర లో రాపాక చానెల్ పై గ్రావెల్ రహదారుల పనులు, 27.70 లక్షలతో గ్రామ పంచాయతి దగ్గరలో రాపాక చానెల్‌పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, 15 లక్షలతో అరట్లకట్ట గ్రామంలో అరట్ల కట్ట బ్రాంచ్ చానల్‌పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, 41.50 లక్షలతో రాపాక చానెల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ముందుగా ఆయా గ్రామాల్లో మంత్రి రామానాయుడుకు పెద్ద సంఖ్యలో రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... రైతుల కష్టం కన్నీళ్లు తెలిసిన వాడిగా నిరంతరం రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తున్నానని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో నా నియోజకవర్గ పరిధి కొమ్ముచిక్కాల నుంచి తిల్లపూడిపాలెం శివారు వరకు రాపాక ఛానెల్ వెంబడి నాలుగైదు సార్లు పాదయాత్ర జరపగా గట్టు వెంబడి వెళ్లే పరిస్థితి లేక సమీప కొబ్బరి తోటలు, పుంతలు, రైల్వే ట్రాకుల గుండా వెళ్ళవలసి వచ్చింది అన్నారు. రైతులు నడవడానికి కాకుండా పండిన ధాన్యాన్ని తెచ్చుకునే పరిస్థితులు లేవని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో కాలవల వెంబడి రహదారుల నిర్మాణం చేపట్టామని, మళ్లీ కూటమి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున చేపడుతున్నామని ఇక ఎటువంటి కష్టాలు ఇబ్బందులు ఉండవని రైతులే సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. గత ప్రభుత్వం రైతులను, వ్యవసాయాన్ని, ఇరిగేషన్ ను పట్టించుకోలేదన్నారు. నేడు ఆఖరి పొలం వరకు సమృద్ధిగా నీరు అందిందని, ఎకరానికి 60 నుంచి 65 బస్తాల ధాన్యం దిగుబడి వస్తుందని, ధాన్యం అమ్మిన రెండు మూడు రోజుల్లో బ్యాంక్ ఖాతాలో సొమ్ములు జమవుతున్నాయని రైతులు సంతోషంగా చెబుతున్నారన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి రాజధాని లేదని నేడు అమరావతి రాజధాని రైతుల విజయమే అన్నారు. చంద్రబాబు ప్రపంచ స్థాయి రాజధాని ఏర్పాటు ద్వారా విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలగబోతాయి అన్నారు. ప్రధానంగా రాజధాని సంపద ద్వారా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి, సంక్షేమానికి కొదవ ఉండదన్నారు. రైతు సంక్షేమంగా పనిచేసే కూటమి ప్రభుత్వానికి రైతంగం అండగా నిలవాలని మంత్రి కోరారు.

# భీమవరంలో మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్



పశ్చిమగోదావరి(చైతన్యరథం): మతిస్థిమితం లేని వ్యక్తులు ఎప్పుడు ఎలా ఉంటారో వారికే తెలియదు. వారిని ఎంతకనిపెట్టుకుని ఉన్నప్పటికీ ప్రమాదకర పరిస్థితులను తెచ్చిపెట్టుకుంటారు. తమను తాము హాని చేసుకోవడమో.. లేక ఇతరులపై దాడి చేయడమో చేస్తుంటారు. ఇలాంటి వాళ్లు రోడ్లపైకి వస్తే జనం పరిస్థితి ఇక అంతే. ఏ క్షణంలో ఏం చేస్తారో తెలియక భయాందోళనకు గురవుతుంటారు. అయితే భీమవరంలో ఓ మతిస్థిమితం లేని వ్యక్తి చేసిన పనితో ప్రజలు వణికిపోయారు. అతడి దగ్గరకు వెళ్లాలంటేనే భయపడిపోయారు. జిల్లాలోని భీమవరంలో ఓ మతిస్థిమితం లేని వ్యక్తి రోడ్డుపై హల్‌చల్ చేశాడు. అతడు చేస్తున్న పని చూసి అంతా అవాక్కయ్యారు. ఏం జరుగుతుందో తెలిసే లోపే అతడు రక్తపుమడుగులో పడి ఉన్నాడు. అతడి దగ్గరకు వెళ్లడానికి కూడా ఎవరూ సాహసం చేయలేకపోయారు. ఆ వ్యక్తి చేస్తున్న పనిని చూస్తూ కూడా ప్రజలు, స్థానికులు పట్టించుకోలేదు. చివరకు అందరూ చూస్తుండగానే ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు.

శనివారం ఉదయం నడిరోడ్డుపై వచ్చిన మతిస్థిమితం లేని వ్యక్తి తనతో పాటు కత్తిని తెచ్చుకున్నారు. జనాల మధ్యలో నిలబడి తన పీకను తానే కోసుకునేందుకు ప్రయత్నించాడు. ఇదంతా కూడా అక్కడే ఉన్న జనం చూస్తున్నప్పటికీ కూడా దగ్గరకు వెళ్లలేదు. అతడు చేసే పనిని చూస్తూ నిలబడ్డారే తప్ప ఆపే ప్రయత్నమూ చేయలేదు. దీంతో ఆ మతిస్థిమితం లేని వ్యక్తి నడిరోడ్డుపై పీకకోసేసుకున్నాడు. తీవ్ర రక్తస్రావం అవడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. పరిస్థితి విషమించడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఉండికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అయితే సదరు వ్యక్తి తొలుత యనమదుర్రు డ్రైన్‌లోకి దూకగా.. అతడిని పోలీసులు రక్షించారు. ఆ తరువాత మల్లిఫ్లెక్స్ ఎదుట కత్తితో హల్‌చల్ చేశాడు. కాలు దగ్గర కోసుకున్నాడు కూడా. అనంతరం పీకకోసుకోవడంతో ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అతడి వివరాలు సేకరించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు పోలీసులు.

## అమరావతి దేవతల రాజధాని అంటూ ప్రధాని ప్రశంసించారు : మంత్రి పార్థసారథి



విజయవాడ (చైతన్యరథం): అమరావతి దేవతల రాజధాని అంటూ ప్రధాని మోదీ ప్రశంసించారని ఏపీ మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రం నంబర్ 1గా ఎదుగుతుందనే నమ్మకాన్ని ప్రధాని కలిగించారన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "సీఎం పనితీరు, దూరదృష్టిని ప్రధాని ప్రశంసించారు. రాష్ట్ర యువత కలలను అమరావతి నిజం చేస్తుందని ఆయన చెప్పారు. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, హెల్త్ రంగాల్లో అమరావతి అభివృద్ధి చెందాలని ప్రధాని ఆకాంక్షించారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో కేంద్రం పని చేస్తోందని చెప్పారు. గత పాలకులు అమరావతిలో విధ్వంసం సృష్టించారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసుకోగలమనే నమ్మకం కలుగుతోంది. సీఎం నాయకత్వంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు సాధ్యమే. ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన. అందుకు అనుగుణంగా అందరం కలిసి పని చేస్తాం" అని పార్థసారథి తెలిపారు.

## అవమానభారంతో రైతులకు ముఖం చూపించలేకే... రాజధాని సభకు జగన్ ముఖం చాటేశాడు

- మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మండిపాటు



చిలకలూరిపేట (చైతన్యరథం): "అమరావతి పునఃనిర్మాణ ఘట్టాన్ని యావత్ భారతావని ఉత్సుకతతో తిలకించింది. 5కోట్ల ఆంధ్రుల కళ్లు చెదిరిపోయేలా, అమరావతిపై అకారణంగా అక్కసు వెళ్లగక్కిన వారు కళ్లలో నిప్పులు పోసుకునేలా రాజధాని సభ నభూతో అన్నట్టుగా భారీస్థాయిలో విజయవంతమైంది. ప్రధాని మోదీ వ్యాఖ్యలు, రాజధానికి అండగా ఉంటానన్న ఆయన భరోసా తెలుగుజాతిలో ఎనలేని ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మతృప్తిని నింపాయి. ప్రధాని ప్రసంగంపై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతుండటమే దానికి నిదర్శనం. దైవానుగ్రహంతో అన్నీ అనుకూలించి, సకాలంలో అమరావతి నిర్మాణం పూర్తై, ఆ మహానగరం తమ బిడ్డలకు బంగారు భవిష్యత్ ను అందించాలన్నదే ప్రజల మనోవాంఛ. నిత్యకల్యాణంలా జరిగే అమరావతి పనుల్ని, రైతుల ఆనందాన్ని చూస్తూ రాజధానిలో తిరగాలనే వాస్తవాన్ని జగన్ గ్రహించాలి చంద్రబాబు పట్టుదల, అకుంఠిత దీక్షతో కేంద్రం చేయూతతో మూడేళ్లలో అమరావతిలో కీలక నిర్మాణాలు పూర్తికావడం తథ్యం. ఆ మహానగరం అందించే ఫలాలు ప్రజలు అనుభవించడం ఖాయం. ముగిసిన ఐదేళ్లలో అధికార గర్వంతో అమరావతిని విధ్వంసం చేసిన వారు, లేనిపోని విషప్రచారంతో ప్రజా రాజధానిపై దుమ్మెత్తిపోసినవారు ప్రజల జయజయ ధ్వానాల మధ్య, ప్రధాని.. ముఖ్యమంత్రి ప్రసంగాల సాక్షిగా తెల్లబోయి ఉంటారు. ప్రజలు నమ్మి కట్టబెట్టిన అధికారాన్ని జగన్ తన స్వార్థ, దోపిడీ ప్రయోజనాలకు వినియోగించుకున్నాడు. అధికారం తన జన్మహక్కు అన్నట్టుగా కన్నూమిన్నూ కానకుండా విర్రవీగుతూ, తన మాటే నెగ్గాలన్న అహంకారంతో దురుద్దేశంతో ప్రజలందరి రాజధాని అమరావతిని విధ్వంసం చేశాడు. భూములిచ్చిన రైతులు, రాజధాని ప్రాంత మహిళలపై దేశచరిత్రలో ఏ పాలకుడు వ్యవహరించని విధంగా అమానుషంగా ప్రవర్తించాడు. తప్పుడుకేసులు, అసమగ్ర చట్టాలతో వారిని చిత్రహింసలకు గురిచేశాడు. మూడు రాజధానులంలూ వారి గుండెల్లో ఆరనిచిచ్చు రేపి, ఆనందించాడు. అధికార గర్వంతో అలా చేసినందుకే ఇప్పుడు అవమానభారంతో అమరావతి సభకు ముఖం చాటేశాడు. రాజధాని రైతులకు తన ముఖం చూపించలేక ప్రధాని హాజరైన సభకు సైతం గైర్హాజరయ్యాడు. మునుముందు తాను అదే ప్రాంతంలో ఉండాలని, అక్కడి ప్రజలమధ్యనే తిరుగుతూ తన రాజకీయ కార్యకలాపాలు సాగించాలనే వాస్తవాన్ని జగన్ గుర్తించాలి. నిత్యకల్యాణంలా అమరావతిలో జరిగే పనుల్ని, రైతులు, రైతుకూలీల సందడిని చూస్తూ, ఆ ప్రాంతప్రజల మధ్యనే తలదించుకొని రోజులు గడపాలనే కఠోర వాస్తవాన్ని గ్రహించి, ఆయన గుండెనిబ్బరంతో వ్యవహరించడం అలవాటు చేసుకోవాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో సూచించారు.

## జగ్గయ్యపేటలో భారీ వర్షం... నేలకూలిన విద్యుత్ స్తంభాలు



జగ్గయ్యపేట (చైతన్యరథం): గురువారం అర్ధరాత్రి ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. పట్టణంలో పలుచెట్లు నేలకూలాగా, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. తెల్లవారుఝామున 3 గంటల నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పట్టణానికి నీటి సరఫరా చేసే వాటర్ వర్క్స్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోవటంతో ప్రత్యామ్నాయంగా జనరేటర్లు ఏర్పాటుచేసి నీటి సరఫరా చేయాల్సి రావటంతో ఆలస్యంగా జరిగింది. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, చైర్మన్ రాఘవేంద్ర, టీడీపీ నేత ధూళిపాళ లక్ష్మణరావు నష్టం జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. ట్రాన్స్ కో ఏఈ కృష్ణారెడ్డితో మాట్లాడి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రపంచ తెలుగు 3వ మహాసభలు కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణను గుంటూరులోని భారతీయ విద్యా భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 2026, జనవరి 3,4,5 తేదీలలో జరగబోయే "ప్రపంచ తెలుగు 3వ మహాసభలు – 2026" పోస్టర్‌ను పెమ్మసాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అక్షరాభ్యాసం చేయించిన తల్లిని, అక్షరం దిద్దించిన గురువుని, అక్షరాలు నేర్పిన బడిని, అక్షరాల సమాహారమైన తెలుగుని, తెలుగు భాషను ప్రేమిస్తూ.. అభిమానిస్తూ.. గౌరవిస్తూ ముందుకు తీసుకు వెళ్తున్న ప్రతి ఒక్కరికి వందనం.. అభివందనం.. పంచమ వేదమైన మహాభారతాన్ని తెలుగులో రాసిన ఆదికవి నన్నయ్య.. తెలుగు భాషలతో తెలుగుదేశం చెప్పిన శ్రీకృష్ణదేవరాయలు... తన రచనా పాటవాలతో అబ్బురపరచిన తెనాలి రామలింగడు.. తెలుగు భాషను అమితంగా ప్రేమించే నందమూరి తారక రామారావు ఇలా చెప్పుకుంటూ పోతే తెలుగు భాష ఔన్నత్యాన్ని, ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన మహానుభావుల, ప్రముఖుల ప్రయత్నాన్ని మనందరం కొనసాగించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గుంటూరు పరిసరాల్లో త్వరలో ఏర్పాటు చేయబోయే ఈ మహాసభలకు అన్ని సౌకర్యాలు అందజేయడానికి సహకరిస్తానని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.



### ఎడ్లే మన జీవనాధారం... ఎండ్ల పందెలను ప్రారంభించిన పెమ్మసాని

పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆయన తండ్రి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ ట్రస్ట్ పేరున స్థానిక నారాకోడూరు వద్ద నిర్వహించిన ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా శనివారం పాల్గొన్నారు. దృఢమైన శరీరం, నడకలో రాజసం, పందెంలో పౌరుషం నింపుకున్న ఒంగోలు జాతి ఎడ్లను ఇక్కడకు తీసుకువచ్చి అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నారు. ధూళిపాళ్ల వీరయ్య చౌదరి జ్ఞాపకార్థం, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చేపట్టిన ఈ ఎడ్ల బల ప్రదర్శన చూస్తుంటే గ్రామీణ క్రీడలు పొన్నూరు నియోజవర్గానికి తరలివచ్చినట్టుంది. యాంత్రిక జీవనం రాకముందు నుంచి ఈ ఎడ్లే మన జీవనాధారంగా ఉండేవి. ఈ ఎడ్ల బలప్రదర్శన ద్వారా తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాలతో ఈ ప్రాంతం కళకళలాడుతుంది. ఇలాంటి పండుగ వాతావరణంలో జరుగుతున్న బలప్రదర్శన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## రైతులపై జగన్ మొసలి కన్నీరు కార్చుతున్నారు : మంత్రి డోలా

- అధికారంలో ఉన్న ఐదేళ్లు జగన్ ఏనాడైనా రైతుల గురించి పట్టించుకున్నారా ?



మర్రిపూడి (చైతన్యరథం): రైతులపై వైసీపీ అధినేత జగన్ మొసలి కన్నీరు కార్చుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా మర్రిపూడిలో రైతులకు యంత్ర పరికరాలు, స్పేయర్లు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులపై జగన్ మొసలి కన్నీరు కార్చుతున్నారు.అధికారంలో ఉన్న ఐదేళ్లు జగన్ ఏనాడైనా రైతుల గురించి పట్టించుకున్నారా? వైసీపీ పాలనలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. గత 5 ఏళ్లు రైతుల్ని విత్తనం నుంచి విక్రయం వరకు దగా చేసింది మీరు కాదా? ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్టల లేని వాళ్ళు కూడా వ్యవసాయం, రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదం. మాది రైతు సంక్షేమ ప్రభుత్వం. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే మా ప్రభుత్వ ధ్యేయమని, అన్నదాతలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని విధాల అండగా ఉన్నారని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## మోదీ పర్యటనతో అమరావతిలో మళ్లీ వెలుగులు : నెట్టెం రఘురాం

జగ్గయ్యపేట(చైతన్యరథం): అమరావతి పునఃప్రారంభ కార్యక్రమం విజయవంతం కావడం ఎంతో సంతోషంగా ఉందని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... మోదీ అమరావతి పర్యటన దశాబ్దకాలపు ప్రజల పోరాటానికి న్యాయం చేయడమే కాకుండా, గతంలో ఆరంభించిన రాజధాని నిర్మాణాన్ని మళ్లీ గట్టి పునాది మీద నిలబెట్టే సంకేతంగా నిలిచిందన్నారు. నరేంద్రమోదీ అమరావతి భవిష్యత్తుపై వెలిబుచ్చిన వ్యాఖ్యలు ప్రజలలో నూతన ఆశను రేకెత్తించాయి. రాజధాని నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం తమ మద్దతు కొనసాగిస్తుందన్న నమ్మకాన్ని ఆయన ప్రసంగంలో నుంచి ప్రజలు గ్రహించారు. "అమరావతి అభివృద్ధి మాత్రమే కాకుండా, ఇది ఆంధ్రప్రదేశ్ కలలకి ప్రతీకగా మారుతుంది" అన్న ఆయన మాటలు ప్రజల హృదయాలను తాకాయి. ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి 15 వేల కోట్ల రుణం మంజూరైంది. జర్మనీకి చెందిన డెవలప్మెంట్ బ్యాంకు కేఎఫ్‌డబ్ల్యు నుంచి రూ.5 వేల కోట్లు, హడ్కో నుంచి 15,400 కోట్లు రుణాలు కల్పించడం హర్షణీయం. నారా చంద్రబాబునాయుడు గతంలో అమరావతిని తలపెట్టిన విధానం, ప్రపంచస్థాయి ప్రణాళికలు, ప్రజల భాగస్వామ్యంతో నిర్మాణం మొదలుపెట్టిన తీరును ప్రజలు మర్చిపోలేరు. వెలగపూడి వేదికగా రాజధానిలో రూ.49 వేల కోట్ల పనులకు, 74 కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు నిర్మాణాలకు ప్రధానమంత్రి మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం ఆయన నేతృత్వంలో అమరావతికి తిరిగి ఉజ్వల దిశానిర్దేశం జరుగుతుందన్న నమ్మకాన్ని బలపరిచింది. పవన్ కళ్యాణ్ ప్రజల గొంతుగా, రైతుల బాధలను పట్టించుకుంటూ, రాజధాని అమరావతికి న్యాయం జరగాలన్న దీర్ఘకాలిక పోరాటానికి అండగా నిలిచిన తీరుకు ఈ సందర్భంలో పూర్తి గుర్తింపు లభించిందన్నారు.



# సీఎం చంద్రబాబు చొరవతో ఏపీలో పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థ

## వైద్యఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్

సర్వేపల్లి, (చైతన్యరథం): రాష్ట్రంలో పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థను రూపొందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కృషి చేస్తున్నామని వైద్యఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వ్యవస్థలన్నింటినీ పటిష్టపరచడంతో పాటు వైద్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామన్నారు. సెకండరీ హెల్త్ విభాగంలో ఇన్ సర్వీస్ కోటా నుంచి వచ్చే వారు 300 మంది ఉండగా, కొత్తగా 300 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. స్పెషలిస్టుల కొరత లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. టీచింగ్ ఆస్పత్రుల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల రిక్రూట్ మెంటుపైనా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లతో పాటు టీచింగ్ స్టాఫ్, ఎఫ్ఎన్ఓ, ఎంఎన్ఓ పోస్టులు, టీచింగ్, నర్సింగ్ పోస్టుల కొరత తీవ్రంగా ఉందన్నారు. అన్ని స్థాయిల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థను రూపకల్పన చేసే ప్రయత్నంలో ఉన్నామన్నారు. ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అల్లీపురం శ్రీ సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన వసతుల కల్పనకు రూ.1.35 కోట్లతో అభివృద్ధి పనులు చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ప్రతిపాదనలు అందజేశారు. ప్రహరీ, అదనపు భవనాలు, మీటింగ్‌హాలు, వాచ్‌మెన్ గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎంపీ నిధుల నుంచి రూ.30 లక్షలు కేటాయించేందుకు అంగీకరించిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావును మంత్రి అభినందించిన మంత్రి మిగిలిన నిధుల కేటాయింపును కూడా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. రూ.30 లక్షలు నిధులు కేటాయించేందుకు అంగీకరించిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావుకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీ బీద మస్తాన్ రావు, ఏపీ ఆక్వా అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వరరావు, ఆర్టీసీ నెల్లూరు రీజినల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.







రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ శాసనమండలి చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ షరీఫ్ మార్కాపురం పట్టణమునకు విచ్చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథిగృహంలో వారితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ

## పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, టీడీపీ నేత పమిడి రవికుమార్

కావలి, (చైతన్యరథం): ఎమ్మెల్యే కే కృష్ణారెడ్డి సూచనతో దగదర్తి మండల కేంద్రంలో వ్యవసాయశాఖ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ పనిముట్లలో పవర్ స్ప్రేయర్స్, కల్టివేటర్, రోటావీటర్, ఆఫ్ వీల్స్ వ్యవ సాయశాఖ ఉన్నత అధికారులు, మండలంలోని వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటరీ రైతు ప్రధాన కార్యదర్శి జలదంకి శ్రీహరి నాయుడు, మండలపార్టీ అధ్యక్షులు అల్లం హనుమంతురావు, మండల టీడీపీ యూనిట్ ఇంచార్జి తాళ్ళూరు సుధాకర్ నాయుడు, మారుబోయిన గోపాల్ , మండల టీడీపీ నాయకుడు గన్నంరెడ్డి హరికిషోర్ రెడ్డి, మండల యూనిట్ ఇంచార్జి పొంకం ప్రతాప్, దుండిగం యూనిట్ ఇంచార్జి కమ్మ శ్రీనివాసులు, దగదర్తి మండలకేంద్రం నుండిటీడీపీ నాయకులుకడియాల సురేష్, కొండపనాయుడు, వెంకపనాయుడు, యువ నాయకుడు వడ్డేవినయ్, వడ్డే పవన్అన్నీ గ్రామాలటీడీపీ నాయకులు, నీటి సంఘం అధ్యక్షులు, కార్యకర్తలు, రైతుసోదరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

## చెక్కులు అందజేసిన టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్, చైతన్యరథం): నియోజకవర్గంలో 11మందికి మంజూరైన షూమారు రూ.12 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శనివారం అందజేశారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకిరాని చికిత్సలు పొందిన వారితో పాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని ఆయన అన్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉదారంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం మంజూరు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు బాధితుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర మేయర్ నంది మండలం భానుశ్రీ, క్లస్టర్ ఇంచార్జు మన్నెం పెంచలనాయుడు, మన్నేపల్లి రఘు, కనపర్తి గంగాధర్, నెల్లూరు రూరల్ మండల ఎమ్మెల్యే కార్యాలయం ఇన్చార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, 33వ డివిజన్ కార్పొరేటర్ కరణం మంజుల,26 వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు బూడిద పురుషోత్తం యాదవ్, 30వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు అత్తివరపు యనాదయ్య, 31వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు కూకటి హరిబాబు యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జగన్ బ్రాండ్ వల్లే డయాలసిస్ రోగుల పెరుగుదల

## ప్రభుత్వ గణాంకాల నివేదికే సాక్ష్యం, ఉదయగిరిలో ఆధునిక వైద్యశాల ఏర్పాటు, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి. వింజమూరులో డయాలసిస్ కేంద్రం ప్రారంభించిన మంత్రి

వింజమూరు, (చైతన్యరథం): మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై సత్య కుమార్ వరాల జల్లు కురిపించారు. శనివారం ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి సత్య కుమార్‌యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా జనరేటర్ ఆ తర్వాత శిలాఫలకం, వెంటనే డయాలసిస్ కేంద్రాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో మంత్రి వై సత్యకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం డయాలసిస్ వ్యాధిగ్రస్తులతో మాట్లాడారు. అందుబాటులో ఉండే డయాలసిస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవులు మాట్లాడారు. నియోజకవర్గంలోని ఆరోగ్య సమస్యలను ప్రస్తావించారు. ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా ప్రభుత్వం కార్పొరేట్ వైద్యం అందిస్తున్నప్పటికీ, చిన్న చిన్న లోపాల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఆరోగ్యశ్రీ అంటే కార్పొరేట్ హాస్పిటల్ వైద్యులు చిన్నచూపు చూస్తున్నారని రోజులు గడుపుతున్నారని అధికంగా బిల్లులు వేసి ప్రభుత్వం వద్ద వసూలు చేస్తున్నారని తెలియజేశారు. దీని ద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని దీనిపై ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మాట్లాడుతూ, అడిగిందే తడవుగా, మెట్ట ప్రాంతం పై ఉన్న ప్రేమతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు, మొదటి బడ్జెట్‌లోనే ఆమోదం తెలిపి, డయాలసిస్ సెంటర్‌ను మంజూరు చేయించిన మంత్రి వై సత్య కుమార్‌కు నియోజకవర్గ ప్రజల తరపున అభినందనలు తెలియజేశారు. ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో కూడా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. అత్యవసర చికిత్సలో అందుబాటులో లేక అనేకమంది ప్రాణాలు వదులుతున్నారని, అటువంటి చికిత్సలు అందేలాగా ఆసుపత్రులను ఆధునికరించాలని కోరారు. మంత్రి వై సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి మాట పక్కన పెడితే, ప్రజల ప్రాణాలను మాత్రం జగన్మోహన్ రెడ్డి హరించారని పేర్కొన్నారు. పరోక్షంగా విమర్శించడం లేదని ప్రభుత్వ నివేదికల ఆధారంగా మాట్లాడుతున్నానని తెలిపారు. గతంలో 18 వేల మంది ఉన్న డయాలసిస్ పేషెంట్లు 2019 – 2024 మధ్యలో 81 వేలకు చేరింది అని తెలిపారు. ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వంలో 21 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 10 నెలల కాలంలో 18 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెల్లూరు ఉమ్మడి జిల్లాకు మూడు డయాలసిస్ కేంద్రాలను మంజూరు చేసినట్లు తెలిపారు. జగన్ అమ్మిన మద్యం తాగి కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరగడమే కాకుండా అనేకమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. గత ప్రభుత్వంలో చేసిన స్కామ్ లు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో డబల్ ఇంజన్‌తో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణం సభ విజయవంతమైందన్నారు. సుమారు యాభై నాలుగు లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా క్యాన్సర్ బాధితులు కూడా పెరుగుతున్నారని, వారిని మొదటి దశలోనే గుర్తించడానికి ఇప్పటికే మూడు కోట్ల మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఉదయగిరి కి తనకు అవినాభావ సంబంధం ఉందని, ప్రతి మండలం పేరే కాకుండా గ్రామాలు కూడా తెలుసునన్నారు. అందుచేత ఉదయగిరి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని మంత్రి తెలిపారు. అడిగినవన్నీ ఇస్తానని అదనంగా కూడా పీపీపీ మోడల్‌లో ఆధునీకరణ వైద్యశాలను అందిస్తానని హామీ ఇచ్చారు. మూడు నెలల కాలంలో ప్రభుత్వ భూమిని ఇస్తామని, ప్రజలు భాగస్వామ్యంతో వైద్యశాలను నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు వింజమూరు సర్పంచ్ సృజన, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మేకపాటి శాంతి కుమారి బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణారెడ్డి ఏ అరుణమ్మ డి ఎంఅండ్‌హెచ్ఓ సుజాత డిసిహెచ్ఓ మునికృష్ణ డీసీఓ కార్తీక్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మంచాల శ్రీనివాసులు నాయుడు గొంగటి సంపూర్ణమ్మ నీలం పద్మ బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు జిల్లా ఉపాధ్యక్షులు పులిచెర్ల నారాయణరెడ్డి మండల అధ్యక్షులు దేగ మధు యాదవ్ జనసేననియోజకవర్గ కోఆర్డినేటర్ కొట్టె వెంకటేశ్వర్లు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి జూపల్లి రాజారావు గణపం సుదర్శన్ రెడ్డి అంకినపల్లి ఓబుల్ రెడ్డి బండారు సత్యనారాయణ ఎంపీపీ ఐ మోహన్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు వనిపెంట హైమావతి సాధం మౌనిక ఏకశిరి భవాని ముఖ్య నాయకులు అధికారులు వైద్యబృందం పాల్గొన్నారు.



# జోన్-5



చైతన్యరథం





## కడపలో టీడీపీ మహానాడు స్థల పరిశీలన

కడప, చైతన్యరథం): కడప జిల్లా వేదికగా ఈ నెల 27,28,29 తేదీలలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మహానాడు కార్యక్రమానికి సంబంధించిన వేదిక, సభా ప్రాంగణ స్థలాన్ని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డితో కలిసి పరిశీలించిన శాసనమండలి సభ్యుడు, జోన్ 5 ఇన్చార్జి బీద రవిచంద్ర,శాసనమండలి సభ్యుడు జోన్ 4 ఇన్చార్జి భూమిరెడ్డి రామ్‌గోపాలరెడ్డి, జోన్ 3 ఇన్చార్జి, మాజీ శాసనమండలి సభ్యుడు మంతెన సత్యనారాయణ రాజు, జోన్ 1 ఇన్చార్జి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర వైద్య విభాగం అధ్యకుడు జెడ్ శివప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హేమంబరధర రావు, నియోజకవర్గ ముఖ్య నేతలు ఉన్నారు.

## అందరికీ చేయూత నివ్వాలి

### ఏడీసీసీ బ్యాంకు కొత్త చైర్మన్ కేశవరెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

రాప్తాడు, (చైతన్యరథం): ఏడీసీసీ బ్యాంక్ అన్ని వర్గాలకు ఉపయోగపడేలా ముందుకు తీసుకెళ్లాలని నూతన చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. తాజాగా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన కేశవరెడ్డి ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని నివాసంలో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. కేశవరెడ్డి ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే సునీత ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. బ్యాంక్ అభివృద్ధికి అందరి సహకారం ఉంటుందని ఆమె తెలిపారు. ఇప్పుడు ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ గా ఉన్నారని భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చూస్తారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులు మీకు ఎప్పటికీ ఉంటాయని ఆమె అన్నారు.



## రాప్తాడులో ఎమ్మెల్యే సునీత విస్తృత పర్యటన

### పలువురి ఇళ్ళకు వెళ్లి పరామర్శలు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గం, ఆత్మకూరు మండలం, సిద్ధరాంపురం గ్రామంలో ఈరోజు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పర్యటించారు. ఈ సందర్భంగా గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన చెంద్రెడ్డి జయమ్మ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇడుముడి సంజప్ప గత రెండు నెలల క్రితం ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. నిన్నటిదినం బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించిన వడ్డే గంగన్న నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని తెలియజేశారు.మాజీ సర్పంచ్ నారాయణప్ప కుమారుడు శస్త్ర చికిత్స చేయించుకున్న రాధాకృష్ణ నివాసానికివెళ్లి పరామర్శించారు. అనంతపురం నగరం, పాపంపేటలో నివాసం ఉంటున్న సిద్ధారంపురం రామాంజనేయులు కుమారుడు శ్రీకాంత్ ఉద్యోగరీత్యా స్విట్జర్లాండ్‌లో ఉంటూ మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు.



## ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసి ఏడీసీసీ, డీసీఎంఎస్ కొత్త చైర్మన్లు

### కేశవరెడ్డి, వెంకటేషులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

అనంతపురం, (చైతన్యరథం): ఏడీసీసీ బ్యాంక్ నూతన చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్‌లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నివాసంలో ఇద్దరు నాయకులు ఎమ్మెల్యేని కలిశారు. తాజాగా ఇద్దరికీ చైర్మన్లుగా ప్రభుత్వం అవకాశం ఇవ్వడంతో ఈ భేటీ జరిగింది. పార్టీ కోసం గత కొన్నేళ్లుగా కేశవరెడ్డి, నెట్టెం వెంకటేష్ చాలా కష్టపడి పని చేస్తున్నారన్నారు. ఇన్ని రోజులు ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ విజయం కోసం పని చేశారన్నారు. ఇద్దరి నాయకులకు అధిష్టానం సముచిత గౌరవం ఇచ్చిందన్నారు. ఏడీసీసీ బ్యాంక్‌ను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేలా పని చేయాలని సూచించారు. డీసీఎంస్ సేవలు మరింత విస్తృతం చేసేలా నెట్టెం వెంకటేష్ పని చేస్తారని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి ఇద్దరు నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గ టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు, మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్‌లు పాల్గొన్నారు.



## వచ్చే నెలలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం

### - ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు విస్తరణ పనులు,
### బుచ్చి మార్కెట్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వెల్లడి


కోవూరు, (చైతన్యరథం): ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ ప్రజావసరాల కోసం తేజో డెవలపర్స్ సౌజన్యంతో చేపట్టిన మార్కెట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. 68 షాపులతో నిర్మిస్తున్న బుచ్చి పట్టణ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు. జూన్ నాటికి షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం చేస్తామన్నారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ ఆక్రమణల తొలగింపుకు సంబంధించి పాత్రికేయులు అడిగిన ఒక ప్రశ్నకు ఎమ్మెల్యే సమాధానమిస్తూ ప్రజలకు యిబ్బంది లేకుండా రోడ్డు విస్తరణ పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, పట్టణ కౌన్సిలర్లతో పాటు టీడీపీ నాయకులు బత్తుల హరికృష్ణ, సూరా శ్రీనివాసులు రెడ్డి, మోర్ల మురళి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కేఎస్ఎన్ కళాశాలలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే ఆదేశాలతో పైప్ లైన్ ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులు
### కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినులు, అధ్యాపకులు

అనంతపురం, (చైతన్యరథం): అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో కేఎస్ఎన్ కళాశాలలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఎమ్మెల్యే దృష్టికి సమస్య వచ్చిన వెంటనే మున్సిపల్ అధికారులకు ఆదేశాలిచ్చారు. కేవలం 4రోజుల్లోనే పైప్ లైన్ వేసి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించారు. కేఎస్ఎన్ కళాశాలలో విద్యార్థినులను ఎలుకుల కరిచిన సంఘటన నేపథ్యంలో ఆయన గత సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అక్కడ పరిస్థితులన్నీ చూసి సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో తమకు వసతిగృహంలో తాగునీటి సమస్య ఉందని విద్యార్థినులు చెప్పారు. నీరు సరిగా రాక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మున్సిపల్ అధికారులను పిలిపించి నీటి సమస్యకు పరిష్కారం చూపించాలని ఆదేశించారు. దీంతో వెంటనే మున్సిపల్ అధికారులు కళాశాలలోని వసతి గృహానికి రెండు ఇంచుల పైప్ లైన్ వేశారు. ఇప్పుడు విద్యార్థినులకు తగినంత నీరు సరఫరా అవుతోంది. ఎమ్మెల్యే దృష్టికి సమస్య వెళ్లిన వెంటనే ఇంత వేగంగా స్పందించడంపై విద్యార్థినులు, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత త్వరగా ఎమ్మెల్యే స్పందిస్తారని కళాశాలకు నీరు వస్తుందనుకోలేదని వారు అన్నారు. కళాశాలలో ఇంకా ఏవైనా మౌలిక వసతులు కావాలంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి కళాశాలలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



## మోడల్ ఆస్పత్రిగా పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం

### డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): పొదలకూరులో పెద్దలు వెంకయ్య నాయుడు ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయించుకున్నామని ప్రస్తుతం మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఒక్క పొదలకూరు మండలమే కాకుండా రాపూరు, సైదాపురం, చేజర్ల, మనుబోలు, కలువాయి, సంగం మండలాల్లోని ప్రజలకు ఈ డయాలసిస్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రోగుల అవసరాల నేపథ్యంలో కోరిన వెంటనే డయాలసిస్ సెంటర్ మంజూరు చేసి, ప్రజలకు అంకితం చేసిన సత్యకుమార్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. డయాలసిస్ సెంటర్‌కు ముఖ్య అవసరమైన జనరేటర్‌తో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామన్నారు. పొదలకూరు, వెంకటాచలం సీహెచ్‌సీలకు జనరేటర్లు, కంప్యూటర్లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు తదితర సామగ్రి అందజేస్తున్నామన్నారు. రూ.1.85 కోట్లు సీఎస్ఆర్ నిధులతో సీఈఐఎల్(సెంబ్ కార్ప్) కంపెనీ ఆయా పరికరాలను అందిస్తోందన్నారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నింటిలోనూ ఆర్వో ప్లాంట్లు, ఫర్నీచర్, వాటర్ డిస్పెన్సరీలు తదితర సామగ్రి అందుబాటులోకి వస్తాయన్నారు. పొదలకూరులోని 30 పడకల ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కోరామన్నారు. సదరం సర్టిఫికెట్ల జారీ కోసం ఆర్థోపెడిక్ వైద్యుడిని నియమించాలని అడిగామన్నారు. ప్రజలకు వైద్యసేవలు అందించడంలో ఈ ఆస్పత్రి రాష్ట్రంలోనే మూడో స్థానంలో ఉందని వెల్లడించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని ఆస్పత్రులకు ఒక రూపు తెచ్చే ప్రయత్నంలో ఉన్నామన్నారు. తన స్వగ్రామం అల్లీపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నవలాకులతోటలో జెడ్పీ హైస్కూలుకు 4 ఎకరాల స్థలాన్ని తమ కుటుంబమే ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఆ భూముల విలువ రూ.30 కోట్ల పైమాటేనని సోమిరెడ్డి వెల్లడించారు.



# ఉగ్రవాదులను తుదముట్టిస్తాం

## - ప్రధాని మోదీ పునరుద్ఘాటన



న్యూఢిల్లీ: మానవాళికి అతిపెద్ద ముప్పుగా పరిణమించిన ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి శనివారం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులపై, వారిని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. నమ్మకం, స్నేహంతో ఇండియా అండగా నిలిచింది.

ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాము. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని ప్రధాని మోదీ తెలిపారు.

జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఉగ్రమూకల కాల్పుల్లో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. ఇటీవల బీహార్ లో జరిగిన కార్యక్రమంలోనూ పహల్గాం దాడి గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నానని మోదీ ఆ సభలో దృఢ స్వరంతో చెప్పారు.

# భారత నౌకాదళ 'త్రిశూల శక్తి'



ముంబయి: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న నేపథ్యంలో సముద్రంలో గస్తీ కాస్తున్న చిత్రాన్ని భారత నౌకాదళం షేర్ చేసింది. అందులో ఒక నౌక, జలాంతర్గామి, హెలికాప్టర్ కనపడుతున్నాయి. అవి.. ఐఎన్ఎస్ కోల్‌కతా, ధ్రువ్ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్, స్కార్పీన్ తరగతికి చెందిన జలాంతర్గామి. భారత నేవీ త్రిశూల శక్తి.. సముద్రం పైన..కింద.. అలల మీదుగా.. అని అర్థం వచ్చేలా ఆ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చారు. ధ్రువ్ హెలికాప్టర్ కార్యకలాపాలను కొన్ని నెలల క్రితం నిలిపిశారు. దీన్నిబట్టి చూస్తే.. ఇది పాతచిత్రం కావొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఇది నెట్‌లో చక్కర్లు కొడుతోంది. ఉగ్ర ఘటన తర్వాత నుంచి భారత సైన్యం శక్తి సామర్థ్యాలను చాటిచెప్పే వీడియోలను సామాజిక మాధ్యమాల్లో అధికారులు షేర్ చేస్తున్న సంగతి తెలిసిందే.

ఇక, కొన్ని నెలల క్రితం నిలిపివేసిన ఆదునాతన తేలికపాటి హెలికాప్టర్ ధ్రువ్ కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. ఆర్మీ, వైమానిక దళంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ.. నౌకాదళంలో ఉన్న ఈ హెలికాప్టర్లకు మాత్రం ఇంకా అనుమతివ్వలేదని తెలిసింది.

అత్యంత అధునాతనమైన స్కార్పీన్ తరగతి జలాంతర్గాములు భారత నౌకాదళంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. ఇవి శత్రు యుద్ధనౌకలు, జలాంతర్గాముల వేట, నిఘా సమాచార సేకరణ, సాగరజలాల్లో మందుపాతరలు అమర్చడం, నిర్దిష్ట ప్రాంతంలో ప్రత్యర్థుల కదలికలపై కన్నేసి ఉంచడం వంటి కార్యకలాపాలు సాగించగలవు. ఫ్రాన్స్ తోడ్పాటుతో నిర్మించిన ఈ జలాంతర్గాములకు శత్రువుల నిఘా సాధనాలకు దొరకని రీతిలో అద్భుతమైన స్టెల్త్ లక్షణాలు ఉన్నాయి. టోర్పడోలు, నౌకా విధ్వంసక క్షిపణులను ప్రయోగించగలవు. భారత నౌకాదళంలో ఐఎన్ఎస్ కోల్‌కతా ప్రధాన డెస్ట్రాయర్. ఇది భారత నౌకాదళానికి చెందిన శక్తివంతమైన యుద్ధ నౌకల్లో ఇది ఒకటి.

# ఆలయంలో తొక్కిసలాట, ఏడుగురు మృతి



పనాజీ: గోవాలో తీవ్ర విషాదం జరిగింది. శిర్గావ్‌లోని శ్రీలైరాయ్ ఆలయంలో అపశ్రుతి చోటుచేసుకుంది. జాతరను పురస్కరించుకొని పెద్ద ఎత్తున భక్తులు రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు మృతిచెందగా.. మరో 50 మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. శ్రీ లైరాయ్ ఆలయంలో శుక్రవారం నుంచి వార్షిక జాతర ప్రారంభమైంది. దీంతో లైరాయ్ అమ్మవారిని దర్శించుకునేందుకు గోవా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆ ఆలయంలో అనాదిగా వస్తున్న నిప్పులపై నడిచే ఆచారంలో శనివారం తెల్లవారుజామున వేలాది మంది పాల్గొన్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా రద్దీ ఎక్కువై పరిస్థితి అదుపు తప్పింది. భక్తులు ఒకరినొకరు తోసుకోవడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఎమర్జెన్సీ సర్వీసెస్ సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపు తెచ్చేందుకు ప్రయత్నించారు. సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. జాతర దృష్ట్యా వచ్చే రద్దీని నియంత్రించేందుకు ఆలయ నిర్వాహకులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పోలీసులు అనుమానిస్తున్నారు.

**ప్రమాదంపై మోదీ ఆరా..**

తొక్కిసలాటలో గాయపడిన వారిని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ పరామర్శించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ తనకు ఫోన్ చేసిన ప్రమాదంపై ఆరా తీసినట్లు తెలిపారు. అన్ని విధాలా అండగా ఉంటామని కేంద్రం భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు.


# ఆత్మాహుతికి బాంబు ఇస్తే..పాకిస్థాన్ వెళతా

## - కర్ణాటక మంత్రి తీవ్రవ్యాఖ్యలు



బెంగళూరు: పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడి తరువాత భారత్-పాకిస్థాన్ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ ఘటనకు ప్రతీకారంగా పాకిస్థాన్‌ను గట్టి దెబ్బకొట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా కర్ణాటక మంత్రి బీజడ్ జమీర్ అహ్మద్‌ఖాన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆత్మాహుతికి బాంబు ఇస్తే పాక్‌పై పోరాటానికి తాను సిద్ధమేనని ఆయన వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ఎప్పటికీ భారత్‌కు శత్రు దేశమే. ఆ దేశంతో మనకు ఎలాంటి సంబంధాలు లేవు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా అంగీకరిస్తే.. ఆ దేశంపై యుద్ధాన్ని ప్రారంభించేందుకు నేను సిద్ధం. ఆత్మాహుతికి నా కొక బాంబు ఇవ్వండి.. అని ఆయన అన్నారు. అంతకుముందు కూడా పహల్గాం దాడిని మంత్రి బండించారు. ఇది చాలా హేయమైన చర్య అని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా ఏకమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి.

# పాక్ దిగుమతులపై నిషేధం




న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తరువాత పాకిస్థాన్‌తో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న భారత్ తాజాగా మరో గట్టి నిర్ణయం తీసుకుంది. ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై నిషేధం విదించింది. ఈ మేరకు భారత వాణిజ్య మంత్రిత్వశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్థాన్లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే షాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్లో వెల్లడించింది.

దిగుమతుల విలువ తక్కువే..

భారత్-పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ-వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక, 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి పాకిస్థాన్ నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే ఆ దేశం నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.

గణాంకాల పరంగా చూస్తే కూడా.. ఈ దిగుమతుల విలువ చాలా తక్కువే. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి పాక్‌కు 447.65 మిలియన్ డాలర్ల వస్తువులు ఎగుమతి కాగా... అక్కడినుంచి కేవలం 0.42 మిలియన్ డాలర్ల ఉత్పత్తులను మాత్రమే దిగుమతి చేసుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా భారత్ జరుపుతున్న వాణిజ్యంలో ఇది కేవలం 0.1శాతం మాత్రమే.

విలువ పరంగా ఈ వాణిజ్యం స్వల్పమే అయినప్పటికీ.. పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యూయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేదం విదించడంతో పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు కుదేలయ్యే అవకాశం ఉంది.

పాక్ ఓడలు రావొద్దు..

మరోవైపు, పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. మర్చెంట్ షిప్పింగ్ చట్టం, 1958లోని 411 సెక్షన్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని వెల్లడించింది. అటు భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.

ఆ దేశం నుంచి వాయు, ఉపరితల మార్గాల ద్వారా భారత్‌కు వచ్చే అన్ని రకాల మెయిల్స్, పార్శిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్ని ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేదం విధించిన అనంతరం ఈ నిర్ణయాన్ని వెల్లడించింది.

# ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ అల్బనీస్

## - వరుసగా రెండోసారి అధికారంలోకి

ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ అల్బనీస్ వరుసగా రెండోసారి విజయం సాధించారు. శనివారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో అల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ గెలుపొందింది. దీంతో 2004 తర్వాత వరుసగా అధికారంలోకి వచ్చిన తొలి ప్రధానిగా ఆయన రికార్డు సృష్టించారు. మరో మూడేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు. తాము సరిగ్గా రాణించలేదని, ఫలితాల్లో ఈ విషయం స్పష్టమైందని చెప్పారు.

ప్రతినిధుల సభలోని 150 స్థానాలకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు క్రమంలో అధికార లేబర్ పార్టీ ఇప్పటికే 86 స్థానాల్లో విజయం సాధించి.. మెజార్టీ మార్కు (76) దాటేసింది. ద్రవ్యోల్బణం, ఇంధన విధానాలు, ఇళ్ల కొరత, వడ్డీ రేట్లలో పెరుగుదలవంటి సమస్యలే ప్రధాన అంశాలుగా ఎన్నికలు సాగాయి. ఓటింగ్ అనంతరం.. అల్బనీస్ సర్కారే మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందనే అంచనాలు వెలువడ్డాయి. 2022 నుంచి ప్రధానిగా ఉన్న ఆయన.. మరో మూడేళ్లపాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత సమయంలో.. ఆస్ట్రేలియన్లు ఆశావాదం, దృఢ సంకల్పాన్ని ఎంచుకున్నారని తన విజయ ప్రసంగంలో అల్బనీస్ తెలిపారు.




ప్రధాని మోదీ శుభాకాంక్షలు..

వరుసగా రెండోసారి ఎన్నికైన అల్బనీస్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. "అఖండ విజయం సాధించి ఆస్ట్రేలియా ప్రధానిగా మరోసారి ఎన్నికైనందుకు అభినందనలు. ఈ తీర్పు మీ నాయకత్వంపై ఆస్ట్రేలియా ప్రజల విశ్వాసాన్ని సూచిస్తోంది. భారత్- ఆస్ట్రేలియాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంచుకునేందుకు, ఇండో- పసిఫిక్‌లో శాంతి, స్థిరత్వం కోసం మన ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లేలా కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నాను" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.





# సీఐఏలో ఉద్యోగాల కోత

## మరికొన్ని ఏజెన్సీల్లోనూ ఉద్యోగులకు చెక్

అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్న ట్రంప్ యంత్రాంగం భారీఎత్తున ఉద్యోగాల్లో కోత విధిస్తున్న విషయం తెలిసిందే. ఈ ఉద్యోగాల తొలగింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇందులోభాగంగా యూఎస్ ప్రభుత్వం తాజాగా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో సంస్కరణలకు సిద్ధమైంది. ఏజెన్సీలోని 1200మంది ఉద్యోగులను తొలగించడానికి కసరత్తు జరుగుతున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఇదే పంథాలో మరికొన్ని ఏజెన్సీలలోనూ వేలాది ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని వెల్లడించాయి. అయితే ఈ నివేదికలపై సీఐఏ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో స్పందించాల్సి ఉంది. సీఐఏలోని ప్రణాళికాబద్ధమైన కోతల గురించి అమెరికా ప్రభుత్వం చట్టసభ సభ్యులకు తెలియజేసినట్లు సమాచారం. ఏజెన్సీలో ఇకపై నియామకాల తగ్గింపునకు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఏజెన్సీలో కొత్త శక్తిని నింపడానికి.. మరింత మెరుగ్గా మార్చడానికి చేపట్టిన సమగ్ర వ్యూహంలో భాగంగా కొన్ని మార్పులు చేస్తున్నట్లు సీఐఏ ప్రతినిధి రాట్ క్లిఫ్ తెలిపారు. తన నేతృత్వంలో సీఐఏ వ్యక్తిగత పక్షపాతాలు లేకుండా.. నిష్పాక్షికంగా పని చేస్తోందన్నారు. ఎంత కష్టమైనప్పటికీ తాము ప్రపంచంలో ఎవరూ వెళ్లలేని ప్రదేశాలకు వెళ్లి.. ప్రతి మూలలోని నిఘా సమాచారాన్ని సేకరిస్తామన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల కోతల్లో భాగంగా ట్రంప్ యంత్రాంగం అక్కడి ప్రభుత్వ విభాగాలపై కొరడా ఝుళిపిస్తోంది. ఇందులోభాగంగా ఆరోగ్యశాఖలో 10వేల ఉద్యోగాలు, రెవెన్యూ సర్వీసులో 20 వేల ఉద్యోగాలు, 24వేల సైనిక ఉద్యోగాలు తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్మిక శక్తిని 82 వేలనుంచి 62 వేలకు తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉద్యోగాల తొలగింపునకు ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను అస్త్రంగా చేసుకుంది. ఈమేరకు ఒక ఈమెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు పంపారు. స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఉద్యోగాలు మానేద్దామని అనుకొని ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు. దీనిద్వారా ఇప్పటివరకు దాదాపు 40 వేల మంది ఉద్యోగాల నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. దేశంలో అనవసర ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ డోజ్ విభాగాన్ని ఏర్పాటుచేశారు. ఉద్యోగాల కోత విషయంలో మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం కీలక పాత్ర పోషించింది. ఈ ఉద్యోగాల తొలగింపు వల్ల అమెరికాకు వేల బిలియన్ డాలర్లు ఖర్చు మిగులుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.





# డ్రాగన్ సీక్రెట్లు చెప్పండి

## చైనా అసంతృప్తులకు సీఐఏ గాలం - 'ఎక్స్' ఖాతాల్లో వీడియోలు విడుదల

చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ పాలనలో అణచివేతను ఎదుర్కొంటున్న అక్కడి ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశిస్తూ అమెరికా నిఘా సంస్థ సీఐఏ సంచలన ప్రకటన చేసింది. 'రండి.. మాతో కలిసి పనిచేయండి' అంటూ మాండరిన్ భాషలో రిక్రూట్మెంట్ వీడియోలను విడుదల చేసింది. సైనికపరంగా, వ్యూహాత్మకంగా చైనా తమకు అతిపెద్ద విరోధిగా భావిస్తున్న అగ్రరాజ్యం.. బీజింగ్ చేపడుతున్న గూఢచర్య ఆపరేషన్లకు ప్రతిచర్యగా ఈ నియామకాలు చేపట్టినట్టు తెలుస్తోంది. చైనా అధికారుల నుంచి రహస్యాలు సేకరించేందుకే ఈ వీడియోలని సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్ క్లిఫ్ చెప్పడం గమనార్హం.

"నిఘా వ్యవస్థలో మానవ వనరులను పెంచుకోవడంతోపాటు చైనాపై మరింత దృష్టి పెట్టేందుకు ఈ చర్యలు చేపట్టాం. ఆర్థికంగా, సైనికపరంగా, సాంకేతికంగా ప్రపంచంపై ఏకఛత్రాధిపత్యం చెలాయించాలని చైనా భావిస్తోంది. ఆ దేశం నుంచి మాకు గూఢచర్యం ముప్పు పొంచి ఉంది. దాన్ని పరిష్కరించుకునేందుకే ఈ వీడియోలు విడుదల చేశాం. చైనా అధికారుల నుంచి రహస్యాలు సేకరించడమే వాటి లక్ష్యం" అని రాట్ క్లిఫ్ వెల్లడించారు. అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ) యూట్యూబ్, 'ఎక్స్' ఖాతాల్లో ఈ రెండు వీడియోలను విడుదల చేయగా... గంటల వ్యవధిలోనే 50 లక్షలకుపైగా వ్యూస్ వచ్చాయి. రెండు నిమిషాలకు పైగా నిడివి ఉన్న వీడియోల్లో.. అధ్యక్షుడు జిన్పింగ్ కమ్యూనిస్టు పార్టీలో అవినీతి వ్యతిరేక ఉద్యమం పేరుతో రాజేసిన నిప్పును ఉదహరిస్తూ సినిమాటిక్ సన్నివేశాలను జోడించారు. నిజాయతీగా పనిచేస్తున్న ఓ పార్టీ నాయకుడు.. అధికార ఒత్తిళ్లకు తలొగ్గాల్సిన పరిస్థితిలో ఉంటాడు. దాన్ని అంగీకరించలేక, భయంతో బతకలేక.. సీఐఏను ఆశ్రయిస్తున్నట్లుగా ఆ వీడియోలో ఉంది. 'నా జీవితాన్ని, నా భవిష్యత్తును నా కంట్రోల్లో ఉంచుకోవాలంటే సీఐఏలో చేరాలి' అనే క్యాప్షన్‌తో అమెరికా సంస్థ ఈ వీడియోలను విడుదల చేసింది. చైనా అధికారులకు మరింత చేరువవ్వాలనే ఉద్దేశంతో మాండరిన్ భాషలో రూపొందించింది. ప్రస్తుతం ఈ వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. వీటిపై చైనా ఇంకా స్పందించలేదు.

# పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో.. పాక్‌లో క్షిపణి ప్రయోగం



పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భూతలం నుంచి భూతలంపైకి తాము 450 కి.మీ. రేంజ్ అబ్దాలి వెపన్ సిస్టమ్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించినట్టు ఇస్లామాబాద్ పేర్కొంది. 'ఇండస్' కసరత్తుల్లో భాగంగా దానిని ప్రయోగించామని వెల్లడించింది. సైనికుల కార్యాచరణ, సంసిద్ధతను నిర్ధారించడం.. క్షిపణుల అధునాతన నావిగేషన్ వ్యవస్థ సహా కీలకమైన సాంకేతిక పరిమితులను ధ్రువీకరించడమే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలిపింది. ఏప్రిల్ 24, 25 తేదీల్లో కరాచీ తీరం వెంబడి ఎకనామిక్ ఎక్స్‌క్లూజివ్ జోన్‌లో భూతలం నుంచి భూతలంపైకి క్షిపణి ప్రయోగాలు నిర్వహించేందుకు పాకిస్థాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అనంతరం ఏప్రిల్ 20-27 మధ్య మరోసారి అలాంటి ప్రకటనే చేసిందని.. తాజాగా ఏప్రిల్ 30 మే 2 మధ్య మరోసారి పరీక్షలు చేపడుతున్నట్లు ప్రకటించింది. అయితే పాక్ తరచూ ఇటువంటి ప్రకటనలు చేస్తూ.. భారత్‌ను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తోందని భారత రక్షణశాఖ అధికారులు మండిపడ్డారు. పహల్గాం దాడి తరువాత భారత ప్రభుత్వం పాక్‌తో సంబంధాలను తెంచుకోవడానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో తొమ్మిది రోజులుగా వాస్తవాధీన రేఖ వెంబడి పాక్ సైన్యం వరుసగా కాల్పులు జరుపుతోంది. ఉగ్రదాడి అనంతరం భారత్ తమపై ప్రతీకార దాడి చేసే అవకాశం ఉందని పాక్ మంత్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం తమ సరిహద్దులో భారీస్థాయిలో సైన్యాన్ని మోహరిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతోపాటు గగనతల రక్షణ, ఫిరంగి వ్యవస్థలను సిద్ధం చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. రాజస్థాన్‌లోని బాడ్మెర్లోని లొంగేవాలా సెక్టార్‌కు అటువైపు ఉన్న ప్రాంతంలో రాడార్, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను పాక్ అప్రమత్తం చేసినట్లు సమాచారం.

# సింధూపై ఏ నిర్మాణం చేపట్టినా పేల్చేస్తాం

## పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ప్రేలాపన - భారత్ నిర్ణయంతో వణుకుతున్న పాక్



పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఆ దాడి తర్వాత పాక్ నడ్డివిరిచేలా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. అందులో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కూడా ఒకటి. దీని గురించి మాట్లాడుతూ తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ప్రేలాపనలు చేశారు. సింధూ జలాలను మళ్లించేందుకు భారత్ ఏ నిర్మాణం చేపట్టినా ధ్వంసం చేస్తామంటూ అవాకులు చవాకులు పేలారు. ఈ మేరకు ఓ మీడియా సంస్థతో మాట్లాడారు. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26మంది ప్రాణాలు కోల్పోయారు. ఇలా ఇరు దేశాల మధ్య వైషమ్యాలు తారస్థాయికి చేరిన సందర్భాలనేకం. అయితే ఇందుకు ప్రతిగా నదీ జలాల ఒప్పందాన్ని పక్కన పెట్టడం ఇదే ప్రథమం. పాకిస్థాన్ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థపై ఇది తీవ్ర ప్రభావం చూపనుందని, దీర్ఘకాలిక ప్రభావం పడనుందని నిపుణులు అంటున్నారు.

ఈ ఒప్పందం నిలిపివేత పాక్ నేతలు పలుమార్లు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పాక్ మాజీ విదేశాంగ మంత్రి, పాక్ పీపుల్స్ పార్టీ చీఫ్ బిలావల్ భుట్టో జర్దారీ నోరు పారేసుకున్న సంగతి తెలిసిందే. సింధూ నదిలో నీరు పారకపోతే.. రక్తం పారుతుందంటూ ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ మాట్లాడారు.



# పిల్లోడు కాదు పులి..

## బౌలింగ్ వేస్తే రెండు వికెట్ రెండు ముక్కలైంది!

14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ మాయాజాలాన్ని ప్రపంచం మొత్తం చూసి ఆశ్చర్యపోయింది. మొదటి బంతికి సిక్స్ అయినా లేదా 35 బంతుల్లో సెంచరీ అయినా వైభవ్ బ్యాటింగ్‌లో పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. కానీ ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ మరో టాలెంట్ వెలుగులోకి వచ్చింది. రాజస్థాన్ తరఫున బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్‌లో కూడా సత్తా చాటగల సామర్థ్యం వైభవ్ సూర్యవంశీకి ఉంది. రాజస్థాన్ రాయల్స్ వైభవ్ బౌలింగ్ వేసిన వీడియోను షేర్ చేసింది.

ఈ వీడియోలో వైభవ్ సూర్యవంశీ స్పిన్ బౌలింగ్ చేస్తున్నట్లు కనిపించింది. నెట్స్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు వైభవ్ సూర్యవంశీ తన స్పిన్‌తో మాయాజాలం చేశాడు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజానికి ఆ వీడియోలో వైభవ్ సూర్యవంశీ తన బౌలింగ్‌తో బ్యాటర్‌ను తీవ్రంగా ఇబ్బందిపెట్టాడు. వైభవ్ ఆ బ్యాటర్‌ను ఔట్ చేశాడు. ఇక్కడివరకు అంతా బాగానే ఉంది కానీ వైభవ్ సూర్యవంశీ తన బంతితో వికెట్‌ను రెండు ముక్కలు చేశాడు.

మొదటి బంతికే సిక్స్ కొట్టిన వైభవ్

వైభవ్ సూర్యవంశీ లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. తన తొలి మ్యాచ్‌లోనే వైభవ్ శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి ఖాతా తెరిచాడు. మొదటి మ్యాచ్‌లో తుఫాను శైలిని ప్రదర్శించిన అనంతరం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ నిజమైన భీకర రూపం కనిపించింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు.

గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ 38 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఈ విధంగా వైభవ్ ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత బ్యాటర్‌గా కూడా నిలిచాడు. ఈ విషయంలో వైభవ్ సూర్యవంశీ భారత ఆటగాడు యూసుఫ్ పఠాన్ రికార్డును బద్దలు కొట్టాడు. అయితే తన మూడో మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఖాతా తెరవకుండానే కేవలం 2 బంతుల్లోనే ఔటయ్యాడు.

# ఉత్కంఠ పోరులో చెన్నైపై విజయం

## ప్లే ఆఫ్స్‌కి బెంగళూరు - పాయింట్ల పట్టికలో తిరిగి అగ్రస్థానానికి






ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మరో చిరస్మరణీయ విజయాన్నందుకుంది. చెన్నై సూపర్ కింగ్స్‌తో శనివారం బెంగళూరు వేదికగా ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 2 పరుగుల తేడాతో గెలుపొందింది. సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను తలపించిన ఈ మ్యాచ్‌లో విజయం ఇరు జట్లను ఊరించింది. యశ్ దయాల్ స్టన్నింగ్ బౌలింగ్‌తో ఆర్‌సీబీ ఓటమి నుంచి గట్టెక్కింది. ఈ గెలుపుతో ఆర్‌సీబీ పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచి ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది.

### 2 ఓవర్లలో 54 రన్స్..

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 213 పరుగుల భారీ స్కోర్ చేసింది. విరాట్ కోహ్లీ(33 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 62), జాకోబ్ బెతెల్(33 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 55) హాఫ్ సెంచరీలతో శుభారంభం అందించగా.. రొమారియో షెపర్డ్(14 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 53 నాటౌట్) ఫాస్టెస్ట్ ఫిఫ్టీతో అదిరిపోయే ముగింపు అందించాడు. అతనికి ధాటికి సీఎస్‌కే చివరి 2 ఓవర్లలో 54 పరుగులు సమర్పించుకుంది. సీఎస్‌కే బౌలర్లలో మతీష పతీరణ(3/36) మూడు వికెట్లు తీయగా.. నూర్ అహ్మద్, సామ్ కరణ్ చెరో వికెట్ పడగొట్టారు. 3 ఓవర్లు బౌలింగ్ చేసిన ఖలీల్ అహ్మద్(0/65) ధారళంగా పరుగులు ఇచ్చుకున్నాడు.

అనంతరం సీఎస్‌కే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 211 పరుగులు చేసి గెలుపొందింది. ఆయుష్ మాత్రే(48 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్స్‌లతో 94) తృటిలో శతకం చేజార్చుకోగా.. రవీంద్ర జడేజా హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆర్‌సీబీ బౌలర్లలో లుంగి ఎంగిడి(3/30) మూడు వికెట్లు తీయగా.. కృనాల్ పాండ్యా, యశ్ దయాల్ చెరో వికెట్ పడగొట్టారు.

### మలుపు తిప్పిన లుంగి ఎంగిడి..

214 పరుగుల భారీ లక్ష్యచేధనలో షేక్ రషీద్(14), సామ్ కరన్(5) విఫలమైనా.. ఆయుషే మాత్రే, జడేజా విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. మూడో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఓవైపు ఆయుషే మాత్రే సెంచరీకి చేరువవ్వగా.. మరోవైపు రవీంద్ర జడేజా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ ఇద్దరూ ఇచ్చిన నాలుగు సునాయస క్యాచ్‌లను ఆర్‌సీబీ ఆటగాళ్లు వదిలేసారు. దాంతో సీఎస్‌కే విజయం లాంఛనమేనని అంతా అనుకున్నారు. కానీ లుంగి ఎంగిడి 17వ ఓవర్‌లో వరుసగా ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రేవిస్(0)లను పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను ఆర్‌సీబీ వైపు మలుపు తిప్పాడు.

### అంపైర్ ఘోర తప్పిదం..

ఆయుష్ మాత్రేను క్యాచ్ ఔట్ చేసిన ఎంగిడి.. డెవాల్డ్ బ్రేవిస్‌ను వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. నిర్ణీత 15 సెకన్లలోపు రివ్యూ కోరకపోవడంతో డెవాల్డ్ బ్రెవిస్ రివ్యూను అంపైర్ అనుమతించలేదు. టైమర్ స్క్రీన్‌లో కనిపించకపోవడంతో జడేజాతో బ్రెవిస్ టైమ్ వేస్ట్ చేశాడు. కానీ రిప్లేలో బంతి ఐదో స్టంప్‌ను మిస్సవ్వడం గమనార్హం. అంపైర్ నితిన్ తప్పిదం సీఎస్‌కే కొంపముంచింది. ఈ ఓవర్‌లో రెండు వికెట్లు తీసిన ఎంగిడి 8 పరుగులే ఇచ్చాడు. 18వ ఓవర్ వేసిన సుయాశ్ శర్మ 6 పరుగులే ఇవ్వగా.. 19వ ఓవర్‌లో భువనేశ్వర్ కుమార్ 14 పరుగులే ఇవ్వడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది.

### మళ్లీ గెలిపించిన యశ్ దయాల్

ఆఖరి ఓవర్‌లో సీఎస్‌కే విజయానికి 15 పరుగులు అవసరమవ్వగా.. యశ్ దయాల్ తొలి మూడు బంతుల్లో రెండు పరుగులు మాత్రమే ఇచ్చి ధోనీని ఎల్బీగా ఔట్ చేశాడు. నాలుగో బంతిని బీమర్‌గా వేయడంతో శివమ్ దూబే భారీ సిక్సర్ బాదాడు. ఇది నోబాల్ కావడంతో చివరి మూడు బంతుల్లో 6 పరుగులు అవసరమయ్యాయి. కట్టడిగా బౌలింగ్ చేసిన యశ్ దయాల్ మూడు సింగిల్స్ మాత్రమే ఇచ్చి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. గతేడాది కూడా యశ్ దయాల్ ఇదే తరహా బౌలింగ్‌తో సీఎస్‌కేపై సంచలన విజయాన్ని అందించాడు. 8 బంతులాడిన ధోనీ ఒక సిక్స్‌తో 12 పరుగులే చేయడం సీఎస్‌కే ఓటమిని శాసించింది. అతను కాస్త దూకుడుగా ఆడి ఉంటే సీఎస్‌కే గెలిచేది.

# తీసికట్టుగా ఎస్‌ఆర్‌హెచ్ ప్రదర్శన: అంబటి రాయుడు

ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా జరిగిన మ్యాచులో గుజరాత్ టైటాన్స్(జీటీ)పై సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) 38 పరుగుల తేడాతో ఓడిపోయింది. వాస్తవానికి ప్యాట్ కమిన్స్ నేతృత్వంలోని ఎస్‌ఆర్‌హెచ్ ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించి, ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోరు నమోదు చేసింది. కానీ ఆ తర్వాత పేలవ ప్రదర్శన, వరుస ఓటములతో 10 మ్యాచ్‌లలో కేవలం 3 విజయాలే సాధించింది. పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. దీంతో తాజాగా నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచులో ఓటమి తర్వాత ఎస్‌ఆర్‌హెచ్ పై సెటైర్లు వేశాడు అంబటి రాయుడు. వారు తిరిగి పుంజుకునే అవకాశమే లేదని అన్నాడు.

ఇండియా మ్యాప్‌లా..


"ఎస్‌ఆర్‌హెచ్ ఇకపై ముందుకు వెళ్లడం చాలా క్లిష్టంగానే కనిపిస్తోంది. ఈ ఓటమితో ఐపీఎల్ 2025 సీజన్ వారికి మరింత దారుణంగా మారింది. ఇది చూస్తుంటే వారికి అడుగున ఉన్న నీళ్లు కూడా ఆవిరైపోతున్నట్టు ఉంది. ఇప్పుడు పాయింట్స్ టేబుల్ చూస్తుంటే.. భారతదేశ మ్యాప్‌లా ఉంది. హైదరాబాద్‌ను దాటి వెళ్తే నేరుగా చెన్నైకి వెళ్తున్నట్టు. వాళ్లు ఎంత దారుణంగా దిగజారారో ఇది చూస్తే అర్థమవుతుంది. ఈ సీజన్‌లో వాళ్లు తిరిగి పుంజుకుంటారని నాకైతే అనిపించడం లేదు. మైదానంలో వారి ఎనర్జీ కూడా చెప్పుకోదగ్గంత లేదు. ఇకనైనా వారు మెరుగైన క్రికెట్ ఆడాలనే దిశగా ముందుకు సాగాలి. నెక్ట్స్ సీజన్ కోసం జట్టును తిరిగి బలంగా నిర్మించడంపై వారు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందనిపిస్తోంది," అని అంబటి రాయుడు వ్యాఖ్యానించాడు.




బౌలింగ్, ఫీల్డింగ్ లో తుస్సు..

గుజరాత్ తో జరిగిన మ్యాచులో సన్ రైజర్స్ ఫీల్డింగ్‌లో నిరాశపరిచింది, జట్టులో తగినంత ఉత్సాహం కనిపించలేదని రాయుడు పేర్కొన్నాడు. "ఈ మ్యాచ్‌ను వాళ్లు మొదటి ఇన్నింగ్స్‌లోనే కోల్పోయారని నేను అనుకుంటున్నా. టార్గెట్ చాలా ఎక్కువగా ఉంది. వారు మ్యాచ్ ప్రారంభంలో చేసిన బౌలింగ్ చూస్తే అది చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. సాధరణంగా ఉంది. అయితే గుజరాత్ అసాధారణమైన బ్యాటింగ్‌కు క్రెడిట్ ఇవ్వాల్సిందే. ఎస్‌ఆర్‌హెచ్ ఫీల్డింగ్‌లో వెనుకబడింది. క్యాచ్‌లు మిస్ చేసింది. జీటీ మాత్రం ఫుల్ ఎనర్జీ చూపించింది. కానీ ఎస్‌ఆర్‌హెచ్ పూర్తి స్థాయిలో డల్‌గా ఆడింది." అని రాయుడు వివరించాడు. ప్రసిద్ధ్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేశాడని పేర్కొన్నాడు అంబటి రాయుడు. జోస్ బట్లర్, రషీద్ ఖాన్ అద్భుతంగా క్యాచులు పట్టుకున్నారని అభినందించాడు.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 4 మే 2025

# హృతిక్.. మంచి డైరెక్టర్ అవుతాడు

రాకేశ్ రోషన్ దర్శకత్వం వహించిన 'క్రిష్' సిరీస్‌లో నాలుగో చిత్రానికి హీరో హృతిక్ దర్శకత్వం వహించనున్నట్టు ఇటీవలే అధికారికంగా ప్రకటించారు. ఆ ప్రకటన చేసినప్పుడు రాకేశ్ భావోద్వేగానికి గురయ్యారని.. కన్నీరు ఆగలేదని ఆయన కుమార్తె సునయన రోషన్ వివరించారు. "హృతిక్ దర్శకుడిగా మారతాడని నేనెప్పుడూ అనుకోలేదు. ఈ విషయంలో నాన్న, నేను ఇద్దరం ఆశ్చర్యానికి గురయ్యాం. 'మీ అన్నయ్యను దర్శకుడిగా పరిచయం చేస్తున్నా' అని నాన్న నాతో చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఏడ్చేశారు. ఆయన కన్నీరు పెట్టుకోవడం నేను ఇప్పటివరకూ చూడలేదు. హృతిక్ గొప్ప దర్శకుడవుతాడని మాకు నమ్మకముంది. అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలోనూ నాన్నకు ఎన్నో సలహాలిచ్చేవాడు. ఎప్పుడూ నాన్నతోనే ఉంటూ స్క్రిప్ట్‌లో మార్పులు సూచించేవాడు. ఇప్పుడు తనే ఓ చిత్రాన్ని రూపొందించడం.. అదీ 'క్రిష్ 4' లాంటి భారీ ప్రాజెక్ట్ కావడం నాకు మరింత ఆనందంగా, గర్వంగా ఉంది" అని సునయన చెప్పారు.




# మళ్లీ.. రౌడీతో రష్మిక

ఆన్‌లైన్‌పై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి ఓ జోడీనే విజయ్ దేవరకొండ- రష్మిక. వీరిద్దరూ కలిసి వెండితెరపై రెండుసార్లు సందడి చేశారు. ఇప్పుడు ఈ జోడీ మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నట్టు వార్తలు వస్తున్నాయి. తాజాగా మైత్రీ మూవీస్ పెట్టిన ఓ పోస్టుకు రష్మిక రిప్లై ఇవ్వడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్డమ్'తో బిజీగా ఉన్నారు. దీనితోపాటు ఆయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే నెల నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇప్పుడీ చిత్రంలో విజయ్ సరసన రష్మిక నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీనిపై నిర్మాణసంస్థ పోస్ట్ పెట్టింది. వేచి చూద్దాం అని అర్థం వచ్చేలా పోస్టు పెడుతూ రష్మికను ట్యాగ్ చేసింది. దీనికి ఆమె రిప్లైగా 'ఓకే..' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేశారు. దీంతో వీరిద్దరి జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే నిజమైతే ముచ్చటగా మూడోసారి ఈ జోడీని చూడొచ్చని సంబరపడుతున్నారు. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌లైన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. కెరీర్‌లో ఎన్ని సినిమాలు చేసినా ఈ చిత్రం వారికెంతో ప్రత్యేకమని గతంలో విజయ్, రష్మిక ఇద్దరూ వెల్లడించారు.



# చిరుకు జోడీగా నయన్

కథానాయకుడు చిరంజీవి తన కొత్త చిత్రం కోసం రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో పడింది చిత్రబృందం. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను రంగంలోకి దించేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఇది చిరు-నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా. వీళ్లిద్దరూ గతంలో'సైరా నరసింహారెడ్డి','గాడ్‌ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్ తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.



# ప్యాన్ ఇండియా సీక్రెట్ ఇదేనట



ముంబయి వేదికగా సినీతారల సందడి మధ్య 'వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్)' ఘనంగా మొదలైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రెండో రోజు అగ్రహీరో నాగార్జున, కార్తి, ఖుష్బూ, అనుపమ్ ఖేర్ దర్శకనిర్మాత కరణ్ జోహార్, ఆమిర్ ఖాన్, విజయ్ దేవరకొండ, కరీనా కపూర్, శ్రద్ధాకపూర్ తదితరులు పలు సెషన్లలో పాల్గొన్నారు.

దేశంలోని సినీ ప్రముఖులందరినీ ఒకచోట చేర్చిన ఈ 'వేవ్స్' సమ్మిట్ రెండో రోజు సదస్సుకు అగ్రహీరో నాగార్జున హాజరై 'తెలంగాణ పెవిలియన్'ను ప్రారంభించారు. అనంతరం ఆయన 'పాన్-ఇండియా సినిమా: మిథ్ ఆర్ మొమెంటమ్' అనే సెషన్లో అనుపమ్ ఖేర్, కార్తి, ఖుష్బూతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ 'పుష్ప' చిత్రాలు దక్షిణాదిలోకన్నా హిందీలోనే ఎక్కువ వసూళ్లు సాధించాయన్నారు. "బాహుబలి', 'పుష్ప', 'కేజీఎఫ్'లాంటి తెలుగు చిత్రాల్ని ప్రపంచ సినీప్రియులు మెచ్చారు. ఇలాంటి కథలను మనం ఇంతకు ముందూ చూశాం. ఉత్తరాది ప్రేక్షకులు కూడా పుష్పరాజ్, యశ్‌లాంటి హీరోల్ని అక్కడి సినిమాల్లో చూడాలని అనుకుంటున్నారు. వారందరికీ కావాల్సిందే ఇలాంటి లార్జర్ దేన్ లైఫ్ హీరోలే. రోజూవారి జీవితంలో ఎంతో ఒత్తిడితో ఉంటారు ప్రజలు. సినిమాలు చూడడం ద్వారా ఆ ఒత్తిడిని అధిగమించాలనుకుంటున్నారు. అలాంటి ప్రేక్షకులకు మనం తెరపై మాయాజాలం చూపించాలి. పాన్ ఇండియా సినిమాల రహస్యం ఒక్కటే.. స్థానిక కథల్ని తెరపైకి తీసుకొచ్చి వసూళ్లు సాధిస్తున్నాయి. భారతీయ సినిమాలు కథ, కథనాల విషయంలో ప్రాంతీయతను కోల్పోకుండా చిత్రాల్ని రూపొందిస్తున్నాయి. అవి స్థానిక కథల నుంచి దూరంగా వెళ్లడం లేదు. అందుకే భారతీయ సినిమాలు విజయవంతమయ్యాయి. దర్శకుడు రాజమౌళి 'బాహుబలి'లోని ప్రతీ ఫ్రేమును తెలుగుతనం ఉట్టిపడేలా తీశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు దాన్ని ఇష్టపడ్డారు. మీరు మీ మాతృభాషపై దృష్టి పెట్టి కథ చెప్తే అది కచ్చితంగా ప్రేక్షకులకు చేరువవుతుంద"'ని అన్నారు.



# పూజ.. టైం బ్యాడ్

స్టార్‌బ్యూటీ పూజాహెగ్డే టైమ్ ఏమాత్రం బాగాలేదని చెప్పాలి. ఆమె నటిస్తున్న సినిమాలు వరుసగా బాక్సాఫీస్ దగ్గర ఫ్లాపులుగా నిలుస్తున్నాయి. భాషతో సంబంధం లేకుండా అమ్మడి కెరీర్ గ్రాఫ్ పడిపోతూ వస్తుంది.తాజాగా స్టార్‌హీరో సూర్య సరసన రెట్రో సినిమాలో నటించింది పూజా హెగ్డే. మే 1న వరల్డ్ వైడ్‌గా మంచి బజ్‌తో రిలీజ్ అయ్యింది. అయితే సినిమాలో ఆమె పాత్రకు ప్రశంసలు దక్కినా, సినిమా రిజల్ట్ మాత్రం మారడం లేదు. దర్శకుడు కార్తిక్ సుబ్బరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రానికి తొలి రోజు అంతంత మాత్రంగా రివ్యూలు లభించాయి. దీనికితోడు బాక్సాఫీస్ దగ్గర ఇతర బిగ్ సినిమాలుకూడా పోటీ పడటంతో రెట్రో చిత్రానికి ఆదరణ తగ్గింది.పూజా నటించిన లాస్ట్ 7 చిత్రాలు వరుసగా ఫ్లాపులుగా నిలవడంతో ఆమె అభిమానులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్ 'రాధేశ్యామ్' మొదలు కొని..బీస్ట్,ఆచార్య,సర్కస్,కిసీ కా భాయ్ కిసీ కి జాన్, దేవా, రెట్రో ఇలా వరుసగా చిత్రాలు ఫెయిల్ అవుతుండటంతో పూజా కెరీర్ డైలమాలో పడింది. మరి పూజా తరువాతి చిత్రంతోనైనా కమ్ బ్యాక్ ఇస్తుందా లేదా? అనేది చూడాలి.

# ప్యారడైజ్‌ను మోయనున్న సరిగమ..

ప్రస్తుతం టాలీవుడ్ చిత్రాలకు నిర్మాణం కష్టంగా మారింది. థియేట్రికల్‌గా ఏ స్టార్ హీరో సినిమా కూడా ప్రేక్షకులనుంచి ఊహించిన రెస్పాన్స్ రావడం లేదు. దీంతో మేకర్స్‌కి తమ సినిమాల్లో షేర్ ఇవ్వడంవంటి డీల్స్‌తో కొన్ని కార్పొరేట్ సంస్థలు తెలుగు చిత్రాలకు ఫండింగ్ చేస్తున్నాయి. ఇప్పుడు ఇదే కోవలో మరో బడా కంపెనీ కూడా తెలుగు ప్రెస్టీజియస్ మూవీకి ఫండింగ్ చేసేందుకు ముందుకు వచ్చింది. న్యాచురల్ స్టార్ నాని నటిస్తున్న నెక్స్ట్ మూవీ 'ది ప్యారడైజ్' షూటింగ్ మొదలైంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సినిమాను తెరకెక్కిస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి. అయితే, సినిమాకు భారీ బడ్జెట్ అవసరం పడుతుండటంతో మేకర్స్ ఇతర ఫండింగ్ కంపెనీలతో డీల్స్ కుదుర్చుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సరిగమ ఈ సినిమాను ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకు వచ్చింది. సరిగమ ఈ చిత్రానికి కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరించనుంది. ఇక ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తుండగా అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను మార్చి 26, 2026లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

